Visakha
Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

# విశాఖ సమాచారమ్

Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

హారిక, హాసిని
కేటరింగ్ & కుకింగ్
బ్రాహ్మణ భోజనాలు
అతి తక్కువ ధరలకే లభించును
All Function Catering (Veg) Order Taken
ప్రొప్రైయిటర్ : సంతోష్ కుమార్
Ph : 8985488221
9014911305
పెదగదిలి, సింహగిరి కోలని, విశాఖపట్నం

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 191 విశాఖపట్నం, 11 మే 2024 శనివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## వారసత్వంగా వచ్చిన భూమిపై సైకో ఫొటో ఎందుకు ? : చంద్రబాబు



ఏలూరు: ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ చాలా దుర్మార్గమైందని తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు. ప్రజల ఆస్తులు కొట్టేయడానికి జగన్ సిద్ధమయ్యారని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆ చట్టాన్ని రద్దు చేసే బాధ్యత తనదని పునరుద్ఘాటించారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకు రఘురామ కృష్ణ రాజును హింసించారన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉండిలో నిర్వహించిన 'ప్రజాగళం' సభలో చంద్రబాబు మాట్లాడారు.

"రాష్ట్రాన్ని పాలించేది అహంకారి, దోపిడీదారు, సైకో. మట్టి, ఆస్తులు కొట్టేసిన ఘనుడు జగన్. మద్యంతో వేల కోట్ల రూపాయలు దోచేశారు. సీఎంగా ఉన్నప్పుడు ఇసుకను ఉచితంగా ఇచ్చాను. ప్రజల భూములు కొట్టేయడానికి జగన్ సిద్ధమయ్యారు. మీ ఆస్తులపై కన్నేశారు. వారసత్వంగా వచ్చిన భూమిపై సైకో ఫొటో ఎందుకు? దీనికి మీరు అంగీకరిస్తారా? ఆమోదయోగ్యమేనా? భూమి మీది.. దానిపై పెత్తనం జలగ జగన్ మోహన్‌రెడ్డిది. అధికారంలోకి రాగానే రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలిస్తాం. ఈ ఎన్నికల్లో ఫ్యానుకు, వైకాపాకు ఉరేయాలి.

(మిగతా 2లో)

## ఘనంగా సింహాద్రి అప్పన్న చందనోత్సవం





### ప్రశాంతంగా నిజరూప దర్శనం చేసుకున్న భక్తులు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సాధారణంగా కొన్ని క్షేత్రాలలో నృ సింహస్వామి ..కొన్ని క్షేత్రాలలో వరాహస్వామి కొలువై పూజాభిషేకాలు అందుకుంటూ ఉంటారు. అలా కాకుండా ఈ రెండు అవతారమూర్తులు ఒక్కటిగా ఏర్పడిన దైవమే సింహాద్రి అప్పన్న. నృసింహస్వామి అవతారాన్ని చూసిన ప్రహ్లాదుడు, అంతకు ముందు అవతారమైన వరాహ అవతారాన్ని చూడాలని ముచ్చటగా ఉందని శ్రీమహా విష్ణువును అడుగుతాడు. అప్పుడు ఆ స్వామి వరాహనృసింహ అవతారాలను కలిపి చూపించిన పుణ్యస్థలి ఇది.

అలాంటి ఈ క్షేత్రంలో ప్రతి ఏడాది 'వైశాఖ శుద్ధ తదియ' రోజున చంద నోత్సవ కార్యక్రమం జరుగుతుంది. స్వామివారి మూర్తిపై ఉన్న 12 మ ణుగుల చందనాన్ని ఒలిచి .. నిజ రూపాన్ని తిలకించడానికి భక్తులకు అనుమతినిస్తారు. అలా ఈ రోజున ఒంటిగంటకు స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారిపై ఉన్న చందనాన్ని చాలా సున్నితంగా ఒలిచారు. ఆనవాయితీ ప్రకారం అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్ గజపతిరాజు తొలిదర్శనం చేసుకున్నారు.

ఆ తరువాత తెల్లవారు జాము 2: 30 గంటల నుంచి భక్తులను అనుమతి నిచ్చారు. స్వామివారి నిజరూప దర్శనానికి కేవలం 12 గంటల వ్యవధి మాత్రమే ఉంటుంది.

(మిగతా 2లో)

## ఏపీలో ఇసుక అక్రమ తవ్వకాలను వెంటనే నిలిపివేయండి: సుప్రీంకోర్టు ఆదేశం



దిల్లీ: ఏపీలో అక్రమ ఇసుక తవ్వకాలను వెంటనే నిలిపివేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. రాష్ట్ర ప్రభుత్వ అధికారులు మైనింగ్ జరిగే ప్రదేశానికి వెళ్లాలని స్పష్టం చేసింది. కేంద్ర పర్యావరణ మంత్రిత్వశాఖ అధికారులు కూడా క్షేత్రస్థాయిలో పర్యటించి తగిన చర్యలు తీసుకోవాలని ధర్మాసనం ఆదేశించింది. అక్రమ మైనింగ్ జరుగుతున్న ప్రదేశాలను ఇప్పటికే గుర్తించినందున తవ్వకాలు నిలిపివేశారా? లేదా? అనేది తనిఖీ చేయాలని సూచించింది. అక్రమ మైనింగ్‌పై చర్యలు తీసుకున్నామన్న రాష్ట్ర ప్రభుత్వ వాదనను సర్వోన్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. మీ చర్యలు అన్నీ కాగితాలపైనే ఉన్నాయని.. క్షేత్రస్థాయిలో కనిపించవని న్యాయమూర్తి జస్టిస్

(మిగతా 2లో)

## కంటతడి పెట్టిన షర్మిల.. జగన్‌కు కౌంటర్



కడప: తాను అడిగిన ప్రశ్నలకు సీఎం జగన్ సూటిగా సమాధానం చెప్పాలని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు, కడప ఎంపీ అభ్యర్థి షర్మిల డిమాండ్ చేశారు. కడపలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ కంటతడి పెట్టుకున్నారు. 'రాజకీయ కాంక్షతోనే కడపలో పోటీ చేస్తున్నానని జగన్ అంటున్నారు. నన్ను రాజకీయాల్లోకి తెచ్చింది జగనన్న కాదా? జైల్లో ఉన్నప్పుడు నన్ను పాదయాత్ర చేయమన్నది మీరు కాదా? నా భర్త, పిల్లల్ని వదిలేసి వేల కి.మీల మేర పాదయాత్ర చేశా. మీ భవిష్యత్ కోసం నా కాలికి గాయమైనా వెనక్కి తగ్గలేదు. పాదయాత్ర సమయంలో వైకాపా అంతా నా చుట్టే తిరిగింది. నాకే రాజకీయ కాంక్ష ఉంటే వైకాపాను నేను హైజాక్ చేసేదాన్ని కాదా? మీ నుంచి పైసా సాయం కోరినట్టయినా నిరూపించగలరా? మీరు వైఎస్‌ఆర్ కొడుకునని ఎందుకు మర్చిపోతున్నారు? ప్రపంచంలో రాజకీయ విబేధాలు ఉన్నవాళ్లు చాలా మంది ఒకే కుటుంబంలో ఉన్నారు. వేర్వేరు పార్టీలో ఉండి ఒకే కుటుంబంలో కొనసాగుతున్నవారు చాలా మంది ఉన్నారు'' అని షర్మిల ఇటీవల జగన్ ఇంటర్వ్యూల్లో చేసిన వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు.

**నాది రాజకీయ కాంక్షా.. ప్రమాణం చేసి చెప్పగలరా?**

"ఆనాడు ప్రతి సభలో,

(మిగతా 2లో)

## మరిన్ని టీడ్కో ఇళ్లు వస్తాయి : తేజశ్విని శ్రీ భరత్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నియోజక వర్గం లోని అర్హులకు మరిన్ని టీడ్కో ఇల్లు మంజూరు అయి వస్తాయని, సంక్షేమ పథకాలు వర్తిస్తాయని హీరో బాలకృష్ణ కుమార్తె ఎంపి అభ్యర్థి ఎం శ్రీ భరత్ సతీమణి తేజస్విని పేర్కొన్నారు. 56వ వార్డు పరిధి లో దయానంద్ నగర్, రాజీవ్ నగర్ చాకలి గెడ్డ వాసుల అభ్యర్థన మేర అండర్ పాత్ వే కూడా మంజూరు అయ్యే రోజు దగ్గరలోనే ఉందన్నారు. 56వ వార్డు కార్పొరేటర్ శరగడం రాజ శేఖర్ నేతృత్వం లో శుక్రవారం ఉదయం ఇక్కడి రాజీవ్ నగర్, ముత్యమాంబ కాలనీ దయానంద నగర్ కాలనీ వాసులు కోరిన అండర్ పాత్ వే కూడా మంజురు చేయించు కొందామని చెప్పారు. ఈ ప్రభుత్వం హయాంలో దూరం అయిపోయిన 5 ఏళ్లుగా లేని అభివృద్ధి అందుకొని ఆనందం అందిపుచ్చుకుందామని అన్నారు. చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా రూపొందించిన సూపర్ 6 పథకాలతో సంక్షేమం అంది వస్తుందని అన్నారు. కొత్తల్లేని అమలుతో ప్రభుత్వం కూడిన పథకాలు అందుకునేలా చేసి రాబోయే చంద్ర బాబు నాయుడు ప్రభుత్వం ప్రతి ఒక్కరి జీవితానికి ఊతం అవుతుందని అన్నారు. అతి విలువైన మీ మీ ఓటులను అబద్దాలతో మోసగించే వారికి కాకుండా నిజమైన నిజాయితీ పరులకు వేసి మీ విలువను పెంచుకొండని అన్నారు. పవిత్రమైన మీ రెండు ఓట్లు భద్రంగా గణ బాబు - భరత్ లకు వేసి అఖండ విజయాన్ని ఇవ్వాలని కోరారు.

ఇక్కడి శివ భద్ర రామలింగేశ్వర స్వామి, పుట్ట బంగారం అమ్మ వారి గుడి, వీరభద్ర స్వామి ఆలయం లు దర్శించుకున్న తేజస్విని ఇక్కడ పొంగుతున్న గెడ్డ సమస్య, పరికారం కాకుండా ఉండిపోయిన రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి సమస్యలను శ్రీ భరత్ సంబంధిత యంత్రాంగంతో మాట్లాడించి ఇక్కడి 2,500 మంది కి పైగా ఉన్న ప్రజా కుటుంబాలకు మేలు చేకూర్చేలా చేస్తానన్నారు. కోలాటం తో స్థానికులు తేజస్విని కి అత్యంత ఘనంగా స్వాగతం పలికిన ఇక్కడి కాలనీ ప్రజలు భరత్ జిందాబాద్, గణ బాబు జిందాబాద్, జై బాలయ్య, జై జై బాలయ్య నినాదాలతో హోరెత్తించారు.

## జగన్ ప్రభుత్వాన్ని గద్దెదించాల్సిందే : పవన్ కల్యాణ్



ప్రజల్ని, రాజకీయనాయకుల్ని మానసిక హింసకు గురిచేసే జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వాన్నిగద్దె దించాల్సిన అవసరముందని జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ అన్నారు. రాష్ట్ర ప్రజలందరి ఆర్థిక, సామాజిక భద్రత, రాష్ట్ర అభివృద్ధి లక్ష్యమే ఎన్డీఏ ఉమ్మడి అజెండా అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. పాలనా వికేంద్రీకరణ పేరుతో మూడు రాజధానులు రాష్ట్రానికి అవసరం లేదని శాసన, పాలన, న్యాయ విభాగాలన్నీ ఒకే చోట ఉన్న రాజధాని మాత్రమే ఉండాలని తేల్చి చెప్పారు. ఓ ప్రముఖ టీవీ ఛానల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో వివిధ అంశాలపై తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

సరైన ఆలోచనా విధానం లేని పాలకులుంటే ఎన్ని గొప్ప చట్టాలున్నా నిష్ప్రయోజనమేనని పవన్ కల్యాణ్ తెలిపారు. అందుకు నిదర్శనమే ల్యాండ్ టైటిలింగ్ చట్టమన్నారు. ప్రజల ఆస్తులపైనా, సరిహద్దులపైనా పాలకుల ముద్రలు సరికాదన్నారు. పట్టాదారు పాసుపుస్తకాలపై , సరిహద్దు రాళ్లపైనా జగన్ బొమ్మలు వేసుకోవడం వల్లే ఈ చట్టం పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్నారు. జగన్ ఐదేళ్ల పాలనలో హిందూ దేవాలయాలపై అనేక దాడులు జరిగాయని వీటి వెనుక ప్రభుత్వ పెద్దల పాత్ర ఉందని ఆయన ఆరోపించారు. రైతులకు కనీసం గోదా సంచుల్ని కూడా సరఫరా చేయలేని రైతు భరోసా కేంద్రాలు రాష్ట్రంలో ఎన్ని ఉంటే ప్రయోజన మేముందని ప్రశ్నించారు.

మానవతా దృక్పథం ఉన్న ప్రభుత్వాలే అధికారంలో ఉండాలని,

(మిగతా 2లో)

ఉత్తమ పార్లమెంటేరియన్‌ను గెలిపించడం మన బాధ్యత



శ్రీమతి బొత్స ఝాన్సీలక్ష్మి గారు రెండుసార్లు లోక్‌సభకు ఎన్నికై విశాఖ ప్రగతి గురించి లోక్‌సభలో అనేక చర్చలు జరిపి తన సామర్థ్యంతో ఎన్నో విజయాలు సాధించారు. అంతేకాకుండా ఉత్తమ పార్లమెంటేరియన్‌గా అవార్డు కూడా పొందారు.
రానున్న సార్వత్రిక ఎన్నికలలో విశాఖ లోక్‌సభ అభ్యర్థిగా పోటీ చేస్తున్న
శ్రీమతి బొత్స ఝాన్సీలక్ష్మిగారిని అత్యధిక మెజారిటీతో గెలిపించవలసిందిగా కోరుతున్నాను.
ఇట్లు
జి.ఎస్.రావు
విశాఖపట్నం

## (మొదటి పేజీ తరువాయిలు)

### వారసత్వంగా వచ్చిన భూమిపై సైకో ఫొటో ఎందుకు ? : చంద్రబాబు

పోలవరం ప్రాజెక్టును పూర్తిచేయని జగన్‌కు ఓటు అడిగే హక్కు లేదు" అని చంద్రబాబు అన్నారు.

పోలింగ్ రోజున వేసే ఓటుతో తాడేపల్లి ప్యాలెస్ బద్దలవ్వాలని తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు. ఏలూరులో జరిగిన ప్రజాగళం సభలో ఆయన ప్రసంగిస్తూ... మీ భూమిపై జగన్ పెత్తనమేంటని నిలదీశారు. వైకాపా ప్రభుత్వ అవినీతి, దోపిడీకి ముగింపు పలకాలని కోరారు. " రాష్ట్ర భవిష్యత్ మార్చుకునేందుకు ఇంకా 3 రోజులే ఉంది. అత్యధిక మెజార్టీతో కూటమి అభ్యర్థులను గెలిపించాలి. గెలుపే ధ్యేయంగా కూటమి కార్యకర్తలు పని చేయాలి. సైకోను సాగనంపడమే లక్ష్యంగా పెట్టుకోవాలి. రాష్ట్ర ప్రజల జీవితాలు మారాలన్నా, రైతులకు సాగు నీరు అందాలన్నా, గిట్టుబాటు ధర రావాలన్నా, పిల్లల భవిష్యత్ బాగుండాలన్నా, రాష్ట్రం నుంచి 'జె బ్రాండ్'లు పూర్తిగా పోవాలన్నా, కరెంట్ ఛార్జీల మోత తప్పాలన్నా అందరూ ఓటు వేసి కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలి " అని చంద్రబాబు పిలుపునిచ్చారు.

### ఘనంగా సింహాద్రి అప్పన్న చందనోత్సవం

అందువలన ఆ స్వామిని దర్శించుకోవడానికి అనేక రాష్ట్రాల నుంచి భక్తులు తండోప తండాలుగా ఈ క్షేత్రానికి తరలివచ్చారు. 'అప్పన్నా' అని భక్తులు ఆప్యాయంగా పిలవడం 'సింహగిరి'పై మారుమ్రోగింది. స్వామివారి స్వయంభూ మూర్తి నుంచి ఒలిచిన చందనాన్ని భక్తులకు ప్రసాదంగా ఇస్తారు. ఆ నిజరూప దర్శనం అనంతరం 3 మణుగుల చందనాన్ని అద్దుతారు. ఆ తరువాత మరో మూడు విశేషమైన రోజులలో మిగతా చందనాన్ని సమర్పిస్తారు.

### ఏపీలో ఇసుక అక్రమ తవ్వకాలను వెంటనే నిలిపివేయండి: సుప్రీంకోర్టు ఆదేశం

అభయ్ ఎస్ ఓఖా ఆగ్రహం వ్యక్తం చేశారు.

రాష్ట్రంలో అక్రమ తవ్వకాలు వెంటనే ఆపాలని.. అనుమతి ఉన్న చోట కూడా యంత్రాలను ఉపయోగించవద్దని గత నెల 29న సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చింది. ఆ తర్వాత కూడా తవ్వకాలు జరిగాయంటూ తేదీ, సమయం, ఇసుక రవాణా చేస్తున్న వాహనాల ఫొటోలను ఎన్జీవో నేత నాగేంద్రకుమార్ అత్యున్నత న్యాయస్థానం ముందుంచారు.

### కంటతడి పెట్టిన షర్మిల.. జగన్‌కు కౌంటర్

ప్రతి అడుగులో జగన్ కోసం కాలికి బలపం కట్టుకొని నేను తిరగలేదా? ఇన్ని త్యాగాలు చేసినా నాకు రాజకీయ కాంక్ష ఉందంటున్నారే.. అదే ఉంటే నేను పొందాలనుకున్న పదవి మీ పార్టీలో మొండిగానైనా పొందగలను. వివేకానందరెడ్డి లాంటి వారు నాకు అండగా నిలబడ్డారు.. నన్ను ఎంపీగా చేయాలని ప్రయత్నించిన ఎంతో మంది మీ పార్టీలోనే ఉన్నారు. అందరి అండ చూసుకొని ఏ రోజైనా అలా వ్యవహరించానా? నాకు రాజకీయ కాంక్ష గానీ, డబ్బు కాంక్ష గానీ ఉందని మీ మనస్సాక్షిలో మీరు నిజంగానే నమ్ముతున్నారా? మీరు సీఎం అయ్యేంత వరకు అన్న కోసమని, రాజశేఖర్ రెడ్డి చేసిన సంక్షేమ పాలన మీరు మళ్లీ తీసుకొస్తారని నమ్మి నేను మీకోసం ఎంతో చేసిన విషయం వాస్తవం కాదా? మనిద్దరం నమ్మే బైబిల్ మీద ఒట్టేసి నేను చెప్పగలను.. నాకు రాజకీయ కాంక్ష గానీ, డబ్బు కాంక్షగానీ, మిమ్మల్ని పదవి అడగకుండా మీ కోసం నిస్వార్థంగా పనిచేశానని నేను ప్రమాణం చేయగలను. మిమ్మల్ని పదవి అడిగానని మీరు అదే బైబిల్‌పై ప్రమాణం చేయగలరా? నాకు రాజకీయ కాంక్ష ఉందని, డబ్బు కాంక్ష ఉందని గానీ రుజువు చేయగలరా? అసలు మనిషిని, మనిషి మంచితనాన్ని గుర్తించడం రాజశేఖర్ రెడ్డి నుంచి మీకు ఎందుకు రాలేదు? ఏదైనా ఒక లావాదేవీ కోసం, లాభం కోసం ఆలోచన చేసే మనిషి కాదు ఆయన. అలాంటి వ్యక్తి బిడ్డని నేను. ఆయన హృదయానికి దగ్గరగా, ఆయన మాటలు వింటూ హృదయంలో హృదయంలా పెరిగాను. ఆయన ఆశయాల కోసం ఆ రకంగానే మీకు సహాయపడాలని నేను నిస్వార్థంగా త్యాగం చేశాను" అంటూ షర్మిల కన్నీరు పెట్టుకున్నారు.

**ఆ మాత్రం ఇంగితం లేకుండా నాపై దుష్ప్రచారమా?**

"జగన్ సోషల్ మీడియా ద్వారా నాపై దారుణంగా దుష్ప్రచారం చేస్తున్నారు. రాజన్న బిడ్డనన్న ఇంగితం లేకుండా నాపై, నా పుట్టుకపై రాక్షస సైన్యంతో ప్రచారం చేయిస్తున్నారు. నాపై వికృతంగా ప్రచారం చేయించినందుకు జగన్ చరిత్రలో నిలిచిపోతారు. మీ కోసం త్యాగం చేసిన చెల్లిని గౌరవించకపోగా మానసికంగా హింసిస్తారా?జగన్‌కు చంద్రబాబు పిచ్చి పట్టుకుంది.. అందుకే భ్రమల్లో బతుకుతున్నారు. జగన్ మానసిక పరిస్థితిపై నాకు నిజంగానే ఆందోళన ఉంది. మాట మాట్లాడితే నేను, సునీత చంద్రబాబు చేతిలో రిమోట్ కంట్రోల్ అని, ఆయన చెప్పినట్లు చేస్తున్నామని అంటున్నారు. జగన్‌వి అన్నీ ఊహజనితమైన ఆరోపణలు. మేం చంద్రబాబు చేతిలో రిమోట్ కంట్రోల్ అనడంలో అర్థంలేదు. ఆయనకు అందరూ కీలు బొమ్మల్లాగే కనిపిస్తారు. మీకు ఎలా వీలైతే అలా మాట్లాడతారా? వివేకా హత్య విషయంలో తొలుత సీబీఐ విచారణ అడిగారు. సీఎం అయ్యాక వద్దన్నారు. ఇదేనా మీకున్న విలువ? అవసరానికి మాట మారుస్తారా? మీకు విలువ అనేది ఉంటే.. వైఎస్ఆర్ పేరును ఛార్జ్‌షీట్‌లో పెట్టించిన వాళ్లకు ఎలా పదవులు ఇస్తారు?" అని ప్రశ్నించారు.

**దొంగ ఎప్పుడైనా దొంగనని చెబుతాడా?**

"మీ పేపర్‌లో వైఎస్ఆర్ ఫొటో.. కింద వివేకాపై తప్పుడు ప్రచారం.. ఇదేనా మీ విలువ? సొంత బాబాయి మీద తప్పుడు ప్రచారం చేస్తారు. ఇదేనా మీకున్న విశ్వసనీయత? మీకు విలువ ఉంటే అవినాష్ రెడ్డి మీద అనుమానం ఎందుకు రాలేదు ? అవినాష్ రెడ్డి నిర్దోషి అని నాలుగు ఇంటర్వ్యూల్లో చెబితే చూసి మీరు కన్విన్స్ అయ్యారా? అలా కన్విన్స్ అవ్వడానికి మీరెవరు? రాజ్యాంగమా? చట్టమా? కన్విన్స్ అవ్వాల్సింది న్యాయ వ్యవస్థ. సీబీఐ వద్ద ఆధారాలు ఉన్నాయి.. నిర్దోషులైతే సీబీఐకి ఎందుకు తప్పించుకొని తిరుగుతున్నారు? దొంగ ఎప్పుడైనా దొంగనని చెబుతాడా? దొంగ మాటలు పిచ్చోళ్లు నమ్ముతారు. మీకు విశ్వసనీయత ఉంటే.. ఏపీకి ప్రత్యేక హోదా ఎందుకు రాలేదు ? పోలవరం ఎందుకు కట్టలేదు ? కడపలో స్టీల్‌ప్లాంట్ ఎందుకు కట్టలేదు? కడపలో 620 గ్రామాలకు కనీసం త్రాగునీరు లేదెందుకు? వైఎస్ఆర్ తర్వాత ఒక్క ఎకరాకు సాగు నీరు ఇవ్వలేదు" అని షర్మిల జగన్‌ను నిలదీశారు.

### జగన్ ప్రభుత్వాన్ని గద్దెదించాల్సిందే : పవన్ కల్యాణ్

ప్రజల కష్టాలను కనీసం వినలేని ప్రభుత్వాలెందుకని పవన్ కల్యాణ్ నిలదీశారు. రాష్ట్ర యువత శక్తి యుక్తుల్ని వాలంటీర్ల పేరిట జగన్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని తీవ్రంగా విమర్శించారు. ముఖ్యమంత్రి జగన్ మీద గులకరాయి పడితే నిందితుల్ని 48 గంటల్లో పట్టుకోగలిగిన వ్యవస్థ ఉన్న జగన్ ప్రభుత్వం రాష్ట్రంలో సంచలనం సృష్టించిన వైఎస్ వివేకానంద హత్య కేసు నిందితుల్ని ఎందుకు పట్టుకోలేకపోయిందని పవన్ కల్యాణ్ ప్రశ్నించారు. కావాలనే వివేకానంద హత్య కేసు నిందితుల్ని జగన్ ప్రభుత్వం కాపాడుతోందని తెలిపారు. ఈ ఎన్నికల్లో వివేకానంద హత్య ఉదంతం తీవ్రంగా ప్రభావితం చేస్తుందని పవన్ అన్నారు.

## కొత్తవలస ప్రాంతం టీడీపి నుంచి పెద్దఎత్తున వైసీపీలో చేరిన నాయకులు, కార్యకర్తలు



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** స్థానిక వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అలజంగి జోగారావు సమక్షంలో పార్టీలో చేరిన టిడిపి సీనియర్ నాయకులు కత్తిరి గోపి, కత్తిరి చంద్రకళ, కత్తిరి కుసుమతో పాటు 5వ వార్డుకు చెందిన 50 కుటుంబాలు పార్వతీపురం కొత్తవలస ప్రాంతంలో ఎన్నోయేళ్లుగా టిడిపిలో కొనసాగురూ వస్తున్న టీడీపికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు, వారి కుటుంబ సభ్యులు ఆ పార్టీకి స్వస్తి పలుకుతూ నేడు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అలజంగి జోగారావు సమక్షంలో 5వ వార్డులో జరిగిన పార్టీ చేరికలు కార్యక్రమంలో వైసీపీ లో చేరడం జరిగినది. 5వ వార్డుకు చెందిన టీడీపీ నాయకులు కార్యకర్తలు కత్తిరి గోపి, కత్తిరి చంద్రకళ, కత్తిరి కుసుమ, గవర పకీరు నాయుడు, ధనపతి రవికుమార్, మార్కొండ్ నాగరాజు, కత్తిరి వేణు, కర్రా వీర్రాజు, నేరడబిల్లి వెంకటరావు, సంగిరెడ్డి పైడయ్య, గుడ్డల నరిసింగరావు తదితరులతో పాటు వారికి చెందిన సుమారుగా 50 కుటుంబాలు వైసీపీలో చేరడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అభ్యర్థి జోగారావు మాట్లాడుతూ పార్టీలో చేరిన అందరికీ సాదర ఆహ్వానం పలుకుతూ మీ అందరి అభీష్టానికి అనుగుణంగా మన జగనన్న పాలన సాగుతుంది అని అందరికీ కూడా మన పార్టీలో మంచి జరుగుతుందని ఎమ్మెల్యే అభ్యర్థి తెలుపుతూ అందరూ కూడా కష్టపడి పని చేసి సోమవారం జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఏకపక్షంగా ఓటింగ్ చేసి జగనన్నకు గెలిపించుకోవాలని పిలుపు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు డా, ద్వారపురెడ్డి రామ్మోహన రావు, పార్టీ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, పార్టీ ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, కో ఆప్షన్ సభ్యులు మెరువ వెంకటరావు, సీనియర్ నాయకులు చండక దేశాలు, వివిధ వార్డులకు చెందిన కౌన్సిలర్ సభ్యులు, సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్నికల బందోబస్తు పై అధికారులకు దిశా నిర్దేశం చేసిన ఎస్పీ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లా 6 అసెంబ్లీ నియోజక వర్గ పరిధి మరియు పెందుర్తి నియోజకవర్గం లోని పరవాడ, సబ్బవరం మండలాల్లో ఈ నెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల పోలింగ్ సందర్భంగా పోలీసు అధికారులు, సిబ్బందిని పోలింగు కేంద్రాలు వద్ద, రూట్ మొబైల్స్ వారు నిర్వహించాల్సిన బందోబస్తు విధులు, భద్రత ఏర్పాట్లు గురించి జిల్లా ఎస్పీ కె.వి. మురళీకృష్ణ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా అధికారులకు దిశా నిర్దేశం చేసారు. స్ట్రాంగ్ రూము నుండి ఈవీఎంలు ఇతర పోలింగ్ సామాగ్రి పోలింగ్ సిబ్బందిని తీసుకువెళ్లడం మొదలు పోలింగ్ ప్రక్రియ ముగిసిన తరువాత వారిని తిరిగి రిసెప్షన్ కేంద్రాలకు సురక్షితంగా కేంద్ర పోలీస్ బలగాల ఎస్కార్టుతో తీసుకువచ్చే వరకు సెక్టర్ అధికారులు, రూట్ ఆఫీసర్ల సహకారంతో పోలింగ్ బూత్ సిబ్బందిని చేర్చడం వారికి అనువైన పరిస్థితులు కల్పించడం చేయాలన్నారు. ఎన్నికల విధుల్లో ఎటువంటి అలసత్వం వద్దని, పార్టీలకు అతీతంగా విధులు నిర్వహించాలని, 100 మీటర్ల పరిధిలో ఓటర్లు మినహా ఇంకెవ్వరూ ఉండకుండా చూడాలని, 200 మీటర్లు దూరంలోనే ఓటర్ల వాహనాలను నిలిపి వేయాలని, ప్రశాంతయుతంగా ఎన్నికల నిర్వహణకు కృతనిశ్చయంతో పని చేయాలని, ఏ చిన్న సమస్య తలెత్తినా వెంటనే సంబధిత అధికారులకు సమాచారం అందించాలని అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ మురళీ కృష్ణ ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ బి.విజయభాస్కర్, డీఎస్పీలు శ్రీ బి.అప్పా రావు పి.నాగేశ్వరరావు, ఇన్స్పెక్టర్లు చంద్రశేఖర్, అప్పలనాయుడు, కుమారస్వామి, గణేష్, సతీష్, మన్మధరావు7మరియు ధనుంజ య నాయుడు, ఎస్సై రఘు వర్మ, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారు:డిఎన్ రెడ్డి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారని గ్రామ, వార్డు సచివాలయం ఎంప్లాయిస్ ఫెడరేషన్ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్, విశాఖ పోర్ట్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు, అఖిల భారత సైరా రెడ్డి సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు డిఎన్ రెడ్డి అన్నారు.విశాఖలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో డిఎన్ రెడ్డి మాట్లాడుతూ నిరుద్యోగ సమస్యను పరిష్కరించేందుకు వైఎస్ జగన్ రూపకల్పన చేసిన గ్రామ, వార్డు సచివాలయం వ్యవస్థలో చేరిన సచివాలయ ఉద్యోగులు ఎన్నెన్నో ఆశలతో ఉద్యోగంలో చేరినప్పటికి శ్రమకు తగ్గ జీతం లభించడం లేదన్నారు.సుమారు లక్షాఇరవైఆరువేల మంది సచివాలయ ఉద్యోగులుగా సేవలందిస్తున్నారని, వీరందరి సంక్షేమం కోసం సచివాలయ ఉద్యోగుల యూనియన్ ను ఏర్పాటు చేయమని వైస్సార్ సీపీ అధిష్టానం కొంత మంది పెద్దలను ఆదేశించిందన్నారు. గౌతమ్ రెడ్డి , కెకె రాజుల అండతో సచివాలయ ఉద్యోగుల మొట్టమొదటి యూనియన్ మీటింగ్ తాను నిర్వహించినట్లు తెలిపారు. తమ ఉద్యోగాల పై ఎన్నో అనుమానాలు ఉన్న తనపై నమ్మకంతో గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు యూనియన్ లో చేరారన్నారు. సచివాలయ ఉద్యోగులకు 010 అకౌంట్ ద్వారా జీతాలు ఇస్తే వారికి ఉద్యోగ భద్రత ఉంటుందని నేను పార్టీ పెద్దలకు సూచించగా నాయకుడిగా ఎదిగిపోతాననే దుగ్ధతో పార్టీలో తనను పక్కనపెట్టారని ఆవేదన వ్యక్తం చేసారు.రెండు సంవత్సరాలలో సచివాలయ ఉద్యోగాలను పర్మనెంటు చెయ్యాల్సి ఉండగా సమైక్య పోరాట ఫలితంగా తొమ్మిది నెలల అనంతరం సచివాలయ ఉద్యోగులను పర్మనెంటు చేసారని ఫలితంగా ఉద్యోగులు తొమ్మిది నెలల సర్వీసు కోల్పోయారన్నారు. సచివాలయ ఉద్యోగులకు గత రెండు సంవత్సరాలుగా ఇవ్వాల్సిన ఇంక్రిమెంట్సు ఆపేసారని విమర్శించారు. ఖాళీలను పూర్తిచెయ్యకుండా ఉద్యోగులపై మరింత పనిభారం మోపుతున్నారని మండిపడ్డారు. సచివాలయ ఉద్యోగులపై ప్రభుత్వాధికారుల ఒత్తిడి, తగిన గౌరవం ఇవ్వకపోవడం, తక్కువ చేసి మాట్లాడడం తదితర కారణాలతో అనకాపల్లి జిల్లాలో ఒక సచివాలయ ఆత్మహత్య చేసుకుని చనిపోయారని,అతడి కుటుంబానికి పార్టీ నుండి గాని, ప్రభుత్వం నుండి గాని కనీసం సానుభూతి కూడా లభించలేదన్నారు. సచివాలయ ఉద్యోగులు ఏ మంత్రిత్వ శాఖ క్రిందకు వస్తారో ఈ రోజుకూ స్పష్టత లేదన్నారు. మహిళా పోలీసులు,హెల్త్ సెక్రటరీలు, సంక్షేమ కార్యదర్శులు వారి ప్రధాన శాఖ ఏదో తెలియకుండానే అమాయకంగా విధులు నిర్వహిస్తున్నారన్నారు. సచివాలయ ఉద్యోగులకు జాబ్ చార్ట్ కూడా రూపొందించకుండా అనేక విధాలుగా వారి శ్రమ దోచుకుంటున్నారన్నారు. గ్రూప్ 1 పరీక్షలు రాసి, అక్కడ ఎంపిక కాకపోగా సచివాలయ ఉద్యోగులుగా చేరిన ఎందరో విద్యావంతులు, మేధావులు కనీస గౌరవం లేకుండా అనేక అవమానాలతో పనిచేస్తున్నారన్నారు. సచివాలయ సిబ్బంది మరణిస్తే, వారి కుటుంబీకులకు కారుణ్య నియామకం క్రింద ఉద్యోగం ఇస్తామని చెప్పిన జగన్ ప్రభుత్వం ఈ రోజువరకు ఒక్కరికి కూడా అలాంటి అవకాశం కల్పించలేదన్నారు. రాష్ట్రంలో 15,004 గ్రామ సచివాలయాల్లో లక్షా ఇరవైఆరువేల మంది పనిచేస్తున్నారన్నారు. ఒక్కొక్కరి కుటుంబం నుండి నాలుగు ఓట్లు చొప్పున సుమారు 5 లక్షల ఓట్లు వీరి ద్వారా వైసిపి పార్టీ లబ్ది పొందిందన్నారు. వీరి ద్వారానే అత్యధిక ఓట్లు సంపాదించాలని వీరి ఉద్యోగాలతోను, జీవితాలతోను ఆటలాడుతున్నారు. అనేక మందిని నమ్మించి రాజీనామాలు చేయించారు. ఇలాంటి వాటిపై ప్రశ్నించిన వారిని పార్టీ నుండి బయటకు పోయేటట్లుగా అవమానిస్తున్నారన్నారు. సచివాలయ ఉద్యోగుల భవిష్యత్తు, కార్మికుల భవిష్యత్ ముందు ముందు బాగుంటుంది అనే నమ్మకం తో నేను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ని వీడి తెలుగుదేశం పార్టీలో చేరానని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ఆశీర్వాదంతో, లోకేష్ బాబు సహకారంతో సచివాలయ ఉద్యోగుల, మిగిలిన కార్మిక సంఘాల భవిష్యత్తు బాగుంటుందని ప్రగాఢంగా విశ్వసిస్తున్నట్లు తెలిపారు. సచివాలయ ఉద్యోగులకు కనీస వేతనంగా 10వేల రూపాయలు ఇస్తామని చంద్రబాబు నాయుడు ప్రకటించారని మరింత గౌరవప్రదంగా ఉద్యోగాలు చేసేలా తెలుగుదేశం పార్టీ సహకారం అందిస్తుందని ఉద్యోగులందరికి తాను భరోసా ఇస్తున్నానని తెలిపారు. సచివాలయ ఉద్యోగులలో తీవ్రమైన ఆందోళన మొదలైందని వైఎస్ఆర్సిపి ప్రభుత్వం మళ్ళీ ఎన్నిక అవ్వడంలేదని సర్వే రిపోర్టులు చెబుతున్న కారణంగా సచివాలయ ఉద్యోగులంతా వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీకి తమ మద్దతు తెలియజేస్తున్నారని,సచివాలయ ఉద్యోగుల కుటుంబాలన్నీ తెలుగుదేశం కూటమికి ఓట్లు వేసేందుకు సిద్ధంగా ఉన్నారని డిఎన్ రెడ్డి తెలిపారు.

**పంచాంగం**

శనివారం 11-05-2024
క్రోధి నామ సంవత్సరము
ఉత్తరాయణం, వసంతరుతువు
వైశాఖమాసం

| | |
|---|---|
| తిథి | : బ. చవితి తె. 04.15 |
| నక్షత్రం | : మృగశిర ప. 12.32 |
| వర్జ్యం | : రా. 09.03 ల 10.40 |

## భీమిలి తగరపువలస ల్లో కాంగ్రెస్ విస్తృత ప్రచారం



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** పోలింగ్ తేదీ సమీపిస్తున్న వేళ కాంగ్రెస్ పార్టీ తన ప్రచారాన్ని ముమ్మరం చేసింది. పార్టీ భీమిలి అభ్యర్థి అడ్డాల వెంకట వర్మ రాజు( హాసిని వర్మ) తన అనుచరులు, నాయకులతో శుక్రవారం భీమిలి, తగరపువలస ల్లో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భం గా వారు పలు మసీదులను సందర్శించి ముస్లిమ్ సోదరులను కలిసి స్థానికుడను అయిన తనకు ఒక అవకాశం ఇచ్చి గెలిపించాలని వర్మ రాజు వారిని కోరారు. కాంగ్రెస్ పార్టీ పరం గా ముస్లిమ్ లకు సంపూర్ణ సహకారం అందిస్తామని ఆయన అన్నారు. పార్టీ జాతీయ నాయకుడు శశిధరూర్ ను కలిసిన వర్మ రాజు : విశాఖ వచ్చిన కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు శశిధరూర్ ను పార్టీ భీమిలి అభ్యర్థి అడ్డాల వెంకట వర్మ రాజు మర్యాద పూర్వకం గా కలిశారు.అనంతరం తన ప్రచారం కొనసాగింపు తీరును వర్మ రాజు ఆయనకు వివరించారు. కార్యక్రమం లో డీసీసీ అధ్యక్షులు శ్రీనివాస్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 20 వార్డులో గడప గడప కార్యక్రమం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఈరోజు 20వ వార్డు పెదవాల్తేర్ వైయస్సార్సీపి సీనియర్ లీడర్ ఆధ్వర్యంలో గడపగడప కార్యక్రమము ఈ ప్రచారంలో అసెంబ్లీ అభ్యర్థి ఎం వివి సత్యనారాయణ గారు అలాగే పార్లమెంట్ సభ్యులు బొత్స ఝాన్సీ గారు రెండు ఓట్లు కూడా ఫ్యాన్ గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో 20వ వార్డు ప్రెసిడెంట్ మద్ది పోలిరెడ్డి గారు. శ్రీ వెంకటేశ్వర స్వామి చైర్పర్సన్. శ్రీమతి పండరీబాయి గారు. బి రమాదేవి. బుజ్జి. కార్యకర్తలు మహిళలందరూ పాల్గొన్నారు.

## ఘనంగా ఎంజి శతాబ్ది ఉత్సవాలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఎం.జి(మోరిస్ గ్యారేజ్ లు), 100 సంవత్సరాల వారసత్వం గల బ్రిటిష్ ఆటోమొబైల్ బ్రాండ్, ఈరోజు 100-సంవత్సరాల లిమిటెడ్ ను విడుదల చేసింది. 110 సంవత్సరాల బ్రిటిష్ రేసింగ్ చరిత్రకు మారు పేరుగా నిలిచిన దిగ్గజపు ఎవ్వర్ గ్రీన్' రంగును పరిచయం చేసింది. వంద సంవత్సరాలకు పైగా రేసింగ్ చరిత్రను సంబరం చేస్తూ, ఈ లిమిటెడ్ ఎడిషన్ మోడల్స్ ఎం.జి ని నిర్వచించే పెర్ఫార్మెన్స పనితనం యొక్క సారాంశాన్న స్వీకరించింది.

ఈ ఎడిషన్స్ 'ఎవ్వర్ గ్రీన్' ఎక్స్ టీరియర్ లో, బ్లాక్ ఫినిష్ రూఫ్ తో డార్క్ ఫినిష్ ఎలిమెంట్స్ తో మరియు టెయిల్ గేట్ పై '100-సంవత్సరాల ఎడిషన్' బ్యాడ్జితో పాటు లభిస్తాయి.

ఈసందర్భంగా సతీందర్ సింగ్ బజ్వా, చీఫ్ కమర్షియల్ ఆఫీసర్, ఎంజి మోటార్ ఇండియా, ఇలా అన్నారు. "మా 100 సంవత్సరాల లిమిటెడ్ ఎడిషన్ విడుదల మా దీర్ఘకాల వారసత్వానికి ఆటోమోటివ్ శ్రేష్టత కోసం అభిరుచికి రుజువుగా నిలిచింది. 'ఎవ్వర్ గ్రీన్' రంగు మా హృదయాల్లో ప్రత్యేకమైన స్థానాన్ని కలిగి ఉంది. బ్రాండ్ ను నిర్వచించే పెర్ఫారెన్స్ వారసత్వం యొక్క స్ఫూర్తికి ప్రతీకగా నిలిచింది. తమ సుసంపన్నమైన వారసత్వం కోసం పేరు పొందిన బ్రాండ్ గాఎంజి తమను తాను స్థిరపరచుకునే లక్ష్యాన్ని కలిగి, రాబోయే సంవత్సరాల్లో కస్టమర్స్ కోరుకున్న విధంగా కొనసాగిస్తుందన్నారు.

విశాఖ సమాచారమ్
శనివారం 11-05-2024

## ఆపరేషన్ కావేరి

భారత సైన్యం చేసిన సాహసోపేతమైన రెండు-రోజుల ఆపరేషన్ కావేరీ కు అంతర్జాతీయ రక్షణ రంగం నివ్వెర పోయింది. ఒకప్పుడు ఇజ్రాయెల్ ఉగాండా లో తన సైనిక చర్య జరిపినప్పుడు ప్రపంచం ఇజ్రాయెల్ సైన్యం వంక ఎలా చూసిందో అదే నివ్వెరపాటుతో భారత సైనిక పాటవాన్ని.. ఇండియన్ ఎయిర్ ఫోర్స్ వేగాన్ని చూసి ప్రపంచం నివ్వెరపోయింది.. భారత్ యొక్క స్వర్ణ యుగం ప్రారంభమైందని ప్రపంచం గమనించింది.. సూడాన్ లో జరిగిన ఈ ఆపరేషన్ మొత్తం ప్రపంచానికి చాలా షాకింగ్ మరియు థ్రిల్లింగ్‌గా ఉంది..ఒక హాలీవుడ్ సినిమాకు ఏమాత్రం తీసిపోని సంఘటన ఇది.. ఉక్రెయిన్ మరియు కాబూల్ నుండి ఇండియన్ ఎయిర్ ఫోర్స్ విమానాల ద్వారా భారతీయులను రక్షించడం పెద్ద విషయం కాదు.. ఎందుకంటే వారిని అక్కడనుంచి లిఫ్ట్ చేసింది పగటిపూట అది కూడా సాధారణ విమానాశ్రయాల్లో.. కానీ సుడాన్‌లో అలా కాదు.. సుడాన్ యొక్క గగనతలం మూసివేశారు..విమానాలు ఎగరడానికి అనుమతి లేదు..కేవలం యుఎస్ మాత్రమే తన రాయబారులను రక్షించడానికి ధైర్యంగా తన హెలికాప్టర్‌లను పంపింది.. పోరాటం విమానాశ్రయాల్లో కూడా జరుగుతున్నందున అలాగే అక్కడ అల్మోస్ట్ అన్ని ఇతర దేశాల దౌత్యవేత్తలు అక్కడికే చేరుకున్నారు కనుక అక్కడనుంచీ మనవాళ్లను కాపాడడం దాదాపు అసాధ్యం.. దేశంలోని చాలా మంది ఇలా చిక్కుకుపోయారు. అక్కడ చిక్కుకున్నవారిలో తొలివిడతలో గుర్తించింది 278 మంది భారతీయులను.. ఇప్పుడు వారిని రక్షించడం పెద్ద సవాలుగా మారింది. ప్రధాని మోదీ భారత వైమానిక దళానికి పూర్తి అధికారాన్ని ఇచ్చారు..

ఇండియన్ ఇంటెలిజెన్స్ సర్వీస్ కూడా రంగంలోకి దిగింది..మిలిటరీ ఇంటిలిజెన్స్ మానిటరింగ్ మొదలుపెట్టింది.. వీళ్ళకి తోడు డైనమిక్ విదేశాంగ శాఖామాత్యులు జైశంకర్ గారి నేతృత్వంలో విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖతో కలిసి ప్రపంచ వాయుసేన చరిత్రలో సువర్ణాక్షరాలతో భారత్ చరిత్రను లిఖించడానికి భారత వైమానిక దళం ఉత్సాహంతో రంగంలోకి దిగింది.. విదేశీ విమానాలు సుడాన్‌లో ఎగరలేవు..ఒకవేళ సూడాన్ కు రెండో వైపునుంచి భారత్ విమానాలు ఎగిరితే ఇంకోవైపు వారు భయంతో దాడి చేయవచ్చు..ప్రధాన విమానాశ్రయం శిథిలమై ఉంది.. ఈ పరిస్తితిలో సూడాన్ అనుమతి లేకుండా భారతీయులను రక్షించాలి. భారత ఇంటెలిజెన్స్ సూడాన్ లో రెక్కీ వేసింది.. రాజధానికి 50 కిలోమీటర్ల దూరంలో మానవరహిత..ఒక పాడుబడిన విమానాశ్రయాన్ని కనుగొంది. అక్కడ విమానాన్ని ల్యాండ్ చేయవచ్చు కానీ సమస్య ఏమిటంటే అన్నింటిలో మొదటిది..అక్కడ భూమిపై ఎవరూ లేరు..కరెంటు లేదు..జనరేటర్ కూడా శిథిలమైంది..ఇక లైట్లు వెలిగే అవకాశమే లేదు.. ఎయిర్ ట్రాఫిక్ గైడెన్స్ లేదు..ఇక్కడ విమానం ల్యాండింగ్ లేదా టేకాఫ్ అయినా ప్రమాదాన్ని కావాలని కొనితెచ్చుకోవడమే.. విమానం వచ్చినా వారిని ధిక్కరించి రహస్యంగా రావడానికి సుడాన్ అనుమతించదు. ఇక రక్షణ విషయానికి వస్తే భారతీయ విమానాలు ఎగరడానికి వాళ్ళ నిఘా లేని మార్గం లేదు.

ఇన్ని సమస్యలు!

అయినా ఇండియన్ ఎయిర్ ఫోర్స్ తన ఆపరేషన్ లో ముందుకే వెళ్లడానికి నిర్ణయం తీసుకుంది.. మొదటగా భారత వైమానిక దళం తన కమాండోలతో కూడిన ఒక పెద్ద విమానాన్ని సౌదీ జెడ్డాకు పంపింది అక్కడ నుండి అది సూడాన్ వైపు వెళ్లడానికి కావలసిన ఇంధనం నింపుకుంది.. ఇంటిలిజెన్స్ ఏజెన్సీలు ముందుగా ఆ 278 మంది భారతీయులను ఆ పాడుపడిన విమానాశ్రయానికి చేర్చాయి.. ఇక ఇండియన్ ఎయిర్ ఫోర్స్ తన జీవితంలోనే అత్యంత ఉద్విగ్నభరితమైన ఆపరేషన్ మొదలుపెట్టింది..అప్పటిదాకా ఏ విమానాన్ని పంపాలో కూడా టీం అత్యంత రహస్యంగా ఉంచింది.. ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ' హెర్క్యులస్ ఎయిర్ క్రాఫ్ట్ ' ను రంగంలోకి దించింది..ఇక సాహసోపేతమైన ఫీట్ మొదలైంది. లైట్లు లేని చీకటిలో నైట్ విజన్ పరికరాల సాయంతో విమానం ఎగిరింది.. లైట్లు లేకుండా ఎగరడంతో సూడానీస్ ఆర్మీ..పారా మిలటరీ దానిని చూడలేకపోయింది. శ్రీహరి కోట షార్ సెంటర్ నుంచి లభించిన ఉపగ్రహ మార్గదర్శకత్వంలో భారత విమానం సంపూర్ణంగా చీకటిలో ప్రయాణించింది. పైలట్లు రాత్రికి రాత్రే విమానాన్ని సురక్షితంగా ల్యాండ్ చేశారు..ఇంజన్ ను షట్ డౌన్ చేయలేదు.. విమానం డోర్ తెరుచుకోవడంతో భారత కమాండోలు పరుగున వెళ్లి విమానంలోకి 278 మందిని మెరుపు వేగంతో తీసుకెళ్లారు. 7 నిమిషాల పాటు విమానం సూడాన్ నేలపైనే ఉండిపోయింది.. నో లైట్స్..నో ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్..నో సైన్ బోర్డ్స్ నథింగ్..అందరూ కూచున్న తర్వాత కేవలం శాటిలైట్ నావిగేషన్ సాయంతో అంతే మెరుపువేగంతో విమానం టేకాఫ్ తీసుకుంది.. సౌదీ అరేబియాలోని జెడ్డాలో విమానం లాండ్ అయిన తర్వాత జెడ్డా నుంచి డిల్లీకి భారతీయులు స్వదేశానికి తిరిగి వచ్చారు. ఈ సంఘటన ప్రపంచ వేదికపై తీవ్ర దిగ్భ్రాంతిని సృష్టించింది..నిజానికి ప్రకంపనాలే పుట్టించింది.. ఇజ్రాయెల్ తప్ప మరే దేశం ఇలాంటి సవాలును తీసుకోలేదు కానీ భారతదేశం ధైర్యం చేసింది. మిలటరీ ఎయిర్ క్రాఫ్ట్ విషయంలో ఇండియన్ ఆర్మీ ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ల శక్తి తెలిసి పాకిస్థాన్ వణికిపోతోంది..చైనా ఆర్మీ చీఫ్ డయపర్స్ కి ఆర్డర్ ఇచ్చాడు.. నిజానికి ఈ ఆపరేషన్ చాలా సవాలుతో..ప్రమాదంతో కూడుకున్నది..విమానం అక్కడ చిక్కుకుపోయినా లేదా అక్కడి ఫైటర్స్ విమానాన్ని గమనించి విమానాన్ని చుట్టుముట్టినా అత్యంత ప్రమాదమే కాదు..భారత్ కు పరువుప్రతిష్టల సమస్య.. కానీ మోదీజీ నాయకత్వంలోని భారతదేశం ప్రపంచంలోనే అతి గొప్ప సాహసం చేసింది. ఆశ్చర్యకరంగా ఇది ఏప్రిల్ 29, 2023 శనివారం నాడు జరిగింది.. ఏదో ఒకటో రెండో జాతీయవాద చానల్స్ తప్ప మిగిలిన భారత మీడియా ఎందుకు మాట్లాడలేదు? భారత సైన్యంపై ప్రపంచం నలుమూలల నుంచి ప్రశంసల వర్షం కురుస్తోంది.. దేశప్రజల ప్రాణాలు కాపాడడంలో ఇజ్రాయెల్ ప్రధానమంత్రుల మాదిరిగా మోదీజీ కూడా చరిత్రలో నిలిచిపోయారు. తమ ప్రజలను కాపాడుకునేందుకు మోదీజీ నాయకత్వంలోని భారత ప్రభుత్వం ఎంతకైనా తెగిస్తుందని నిరూపించింది. ఈ ఘనత సాధించిన పైలట్, క్రూ చీఫ్ వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. వీరి పేర్లను అవార్డులకు ఎప్పుడు ప్రకటిస్తారో అప్పుడే బహుశా వారి పేర్లు కచ్చితంగా తెలిసే అవకాశం ఉంది. భారత వైమానిక దళం ఒక గొప్ప విజయాన్ని సాధించింది.. ప్రతి భారతీయుడు తమ ఛాతీని పైకెత్తి గర్వంగా వారికి సెల్యూట్ చేయాల్సిన సమయం ఆసన్నమైంది.

దక్షిణ మధ్య రైల్వే
దక్షిణ మధ్య రైల్వే యొక్క టెండరు నోటీసులలోని వివరములు మా వెబ్‌సైట్: www.scr.indianrailways.gov.in నందు కూడా చూడవచ్చును.

బహిరంగ ఈ-టెండరు నోటీస్ నెం. డిఆర్ఎం/పనులు/బిజెడ్ఎ/13/2024 తేది. 08.05.2024
PUB/0431

భారత రాష్ట్రపతి తరపున దిగువ సంతకం చేసిన వారు దిగువ తెలిపిన పనులకు ఎదురుగా సూచించబడిన తేదీలలో గం. 15.00 వరకు ఈ-టెండర్లు ఆహ్వానించుచున్నారు.

వ.నెం.: 01 టెండరు నెం.: ఈ-12-సౌత్-2024 పని పేరు : SW-I: జిడిఆర్- బిజెడ్ఎ సెక్షన్: టిటిఆర్ఆర్- 6 సెట్లు. సీనియర్ డిఇఎన్/సౌత్/ బిజెడ్ఎ పరిధిలో గూడూరు- చిగంజ్యాం స్టేషన్ల నడుమ వివిధ లొకేషన్లలో ఐఎంపీ. ఎస్ఈజె -19 సెట్లు ఎఎస్‌జె-76 నెంబర్లు. SW-II: సీనియర్ డిఇఎన్/సౌత్/ బిజెడ్ఎ పరిధిలో గూడూరు- చిగంజ్యాం స్టేషన్ల నడుమ వివిధ లొకేషన్లలో టిటిఆర్- (టిఎస్ఆర్)-46 సెట్లు. టెండరు విలువ: రూ 11143992/- ధరావత్తు: రూ 205700/- పూర్తి చేయు కాలము: 12(పన్నెండు) నెలలు మూసివేయు తేది: 20/05/2024.

వ.నెం.: 02 టెండరు నెం.: ఈ-13-సౌత్-2024 పని పేరు : బిజెడ్ఎ-జిడిఆర్ సెక్షన్: బిటిటిఆర్- అంబ్రెల్లా వర్క్స్ (పిహెచ్-6400) ఆఫ్ 2023-2024 క్రింద నూతన రన్నింగ్ రూం వినియోగించు బెడ్ కెపాసిటీ (30 బెడ్ కెపాసిటీ) డైనింగ్ హాల్, కిచెన్, ఎయిర్ కండీషనింగ్ పనులతో సహా. (ప్రాజెక్ట్ ఐ.డి నెం: 11.06.64.23.55.003) ప్రతిపాదిత నిర్మాణము. టెండరు విలువ: రూ 11492075/- ధరావత్తు: రూ 207500/- పూర్తి చేయు కాలము: 09(తొమ్మిది) నెలలు మూసివేయు తేది: 23/05/2024.

వ.నెం.: 03 టెండరు నెం.: ఈ-14-సౌత్-2024 పని పేరు : ఎడిఇఎన్/ఓజిఎల్ సబ్ డివిజన్ యొక్క ఎస్ఎస్ఈ/డబ్ల్యూ/ ఓజిఎల్ సెక్షన్ యందు ప్రతిపాదిత బాక్స్ లాంచింగ్ మరియు మిగులు రక్షణ పనులు వంతెన నెం. 581 అప్ & 587/ఎ అప్ ఆర్‌సీసీ బాక్సులతో సహా ఓపెన్ కట్ విధానంలో. టెండరు విలువ: రూ 46518746/- ధరావత్తు: రూ 382600/- పూర్తి చేయు కాలము: 12(పన్నెండు) నెలలు మూసివేయు తేది: 14/05/2024.

వ.నెం.: 04 టెండరు నెం.: ఈ-15-సౌత్-2024 పని పేరు : గూడూరు- విజయవాడ సెక్షన్: సీనియర్ డిఇఎన్/సౌత్/బిజెడ్ఎ పరిధిలో ఎడిఇఎన్/ఓజిఎల్ & ఎడిఇఎన్/ఎన్ఎల్ఆర్ సబ్ డివిజన్లలో వివిధ లొకేషన్లలో ఇన్-సర్వీస్ రైల్స్ గాజ్ ఫేస్ & నాన్ గాజ్ ఫేస్‌లపై పెయింటింగ్ పనులు. టెండరు విలువ: రూ 31960042/- ధరావత్తు: రూ 309800/- పూర్తి చేయు కాలము: 12(పన్నెండు) నెలలు మూసివేయు తేది: 31/05/2024.

వ.నెం.: 05 టెండరు నెం.: ఈ-16-ఈస్ట్-బిజెడ్ఎ-2024 పని పేరు : బిజెడ్ఎ డివిజన్: డిఇఎన్/ఈస్ట్/ బిజెడ్ఎ పరిధిలో ఎడిఇఎన్/లైన్స్/ బిజెడ్ఎ సబ్ డివిజన్ యందు రెండు సంవత్సరముల పాటు సిఎంఎస్ క్రాసింగ్‌లు రీ కండీషనింగ్ చేయుట. టెండరు విలువ: రూ 10641681/- ధరావత్తు: రూ 239300/- పూర్తి చేయు కాలము: 24 (ఇరవై నాలుగు) నెలలు మూసివేయు తేది: 29/05/2024.

వ.నెం.: 06 టెండరు నెం.: ఈ-17-ఈస్ట్-బిజెడ్ఎ-2024 పని పేరు : బిజెడ్ఎ- విజయవాడ స్టేషన్ వద్ద గుంటూరు బావి నుండి కోచ్ వాటర్ సప్లై వరకు సంబంధించిన పైప్‌లైనుకు మరమ్మత్తులు మరియు అసోసియేటెడ్ పంపింగ్ ఏర్పాట్లు. టెండరు విలువ: రూ 2365422/- ధరావత్తు: రూ 47300/- పూర్తి చేయు కాలము: 06 (ఆరు) నెలలు మూసివేయు తేది: 29/05/2024.

వ.నెం.: 07 టెండరు నెం.: ఈ-18-ఈస్ట్-బిజెడ్ఎ-2024 పని పేరు : బిజెడ్ఎ-కెవి సెక్షన్: ఎస్ఎస్ఈ/పనులు/ బిజెడ్ఎ సెక్షన్ యందు ప్రీ క్యాస్ట్ ఆర్‌సీసీ ప్యానల్స్ వినియోగిస్తూ 130 కెంఎంపిహెచ్ కొరకు సిక్స్ ఫెన్సింగ్ బౌండరీ వాల్ ఇన్వర్టెడ్ టీ ఎలిమెంట్‌తో ఐదు కిలోమీటర్ల ఫెన్సింగ్ పొడవున వేయుట. (ఫేజ్-1) టెండరు విలువ: రూ 20882662/- ధరావత్తు: రూ 254400/- పూర్తి చేయు కాలము: 12 (పన్నెండు) నెలలు మూసివేయు తేది: 29/05/2024.

వ.నెం.: 08 టెండరు నెం.: ఈ-09-బ్రిడ్జెస్-బిజెడ్ఎ-2024 పని పేరు : బిజెడ్ఎ డివిజన్: బిజెడ్ఎ- విఎస్‌కెపి సెక్షన్: ఆర్ఓబిఎస్-25 యొక్క బేరింగ్‌ల తనిఖీ నిమిత్తం ఇన్‌స్పెక్షన్ ప్లాట్‌ఫారముల ఏర్పాటు. టెండరు విలువ: రూ 6940297/- ధరావత్తు: రూ 138800/- పూర్తి చేయు కాలము: 12 (పన్నెండు) నెలలు మూసివేయు తేది: 28/05/2024.

ఔత్సాహిక టెండరుదారులు పై టెండరు మూసివేయు తేదీకి ముందు రోజు వరకు ఏవైనా సవరణలు/ మార్పులు చేయబడినవేమో తెలుసుకొనుట కొరకు మా వెబ్‌సైట్ "www.ireps.gov.in" సందర్శించవలసిందిగా సూచించడమైనది

మా వెబ్‌సైట్ "www.ireps.gov.in"

A0552
డివిజనల్ రైల్వే మేనేజర్ పనులు, విజయవాడ

టెండరు షరతులు/వివరాలు/ నిబంధనలు, మరియు టెండరు డాక్యుమెంట్లు డౌన్‌లోడింగ్ కొరకు వెబ్‌సైట్ www.ireps.gov.in లేదా http://www.scr.indianrailways.gov.in ను సందర్శించండి.



సింహాచలం చందనోత్సవాన్ని పురస్కరించుకొని నగరానికి చెందిన సర్వేయర్ గణపతి దంపతులు టీటీడీ కళ్యాణ మండపం వద్ద ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు చలివేంద్రం ఏర్పాటు చేసి అందరికీ మజ్జిగ పంచిపెట్టారు.
సింహాచలం, (విశాఖ సమాచారమ్)

## మహిళలకు అండగా ఉండేది తెలుగుదేశం పార్టీయే - గంటా శారద

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): రాష్ట్రం మహిళలకు ఎల్లప్పుడూ అండగా ఉండేది తెలుగుదేశం పార్టీ అని భీమిలి కూటమి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు సతీమణి, మహిళా నాయకురాలు గంటా శారద అన్నారు. జనసేన పార్టీ నాయకుల ఆధ్వర్యంలో స్థానిక తగరపువలస లో గురువారం రాత్రి ఆడపడుచులకు ఆత్మీయ పిలుపు కార్యక్రమం జరిగింది. దీనిలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ మహిళా సమస్యల పరిష్కారం కొరకు సహాయ కేంద్రాలు ఏర్పాటు చేసి మహిళలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. జనసేన నియోజక వర్గ నాయకురాలు బొండపల్లి దేవి మాట్లాడుతూ నియోజక వర్గం లో కూటమి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు విజయం తథ్యం అని అతని గెలుపును ఎవ్వరూ ఆపలేరని ఆమె అన్నారు. కార్యక్రమం లో జనసేన నాయకులు నీలాపు శంకర్ రెడ్డి, నవిరి రాజు, జనసైనికులు, టీడీపీ నాయకులు తమ్మిన సూరిబాబు, దేముళ్ళు, నరవ రామారావు తదితరులు పాల్గొన్నారు.

# పెదభోగిలి లో వైసీపీ ప్రచార ర్యాలీ

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): స్థానిక వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అలజంగి జోగారావు సారథ్యంలో ఎన్నికల ప్రచార కార్యక్రమం కొరకు పెదభోగిలి విచ్చేసిన ఆయనకు వేలాది మంది ప్రజానీకం ఘన స్వాగతం పలికింది సీతానగరం మండలంలో వైసీపీ కి తిరుగులేని మెజారిటీ సాధించబోతుంది అన్న దానికి నిదర్శనంగా నిలిచింది నేటి ఎమ్మెల్యే అభ్యర్థి అలజంగి జోగారావు ఎన్నికల ప్రచారం భారీ ర్యాలీ కార్యక్రమంజగనన్నకు, జోగన్నకు మద్దతుగా నిలవాలని మళ్లీ వారే రావాలని కోరుకుంటూ కిలోమీటర్లు మీరే బారులు తీరి భారీ ర్యాలీగా మద్దతు తెలిపిన పెదభోగిలి గ్రామము ప్రజానీకం ఎవరు ఎన్ని అపోహలు సృష్టించిన, అసత్యాలు ప్రసాదం చేసిన, మైండ్



గేమ్ ఆడినా సరే సీతానగరం మండలం అప్పటికీ, ఇప్పటికీ, ఎప్పటికీ వైసీపీకి అడ్డాగా నిలిచి భారీ ఆధిక్యాన్ని కట్టబెట్టడం తథ్యం అంటూ మండల కేంద్రం నడి బొడ్డున వేలాది మంది ప్రజానీకం ఎమ్మెల్యే అభ్యర్థి జోగారావు కి పెద్ద యెత్తున మద్దతు తెలుపుతూ మండుటెండను లెక్కచేయకుండా గ్రామం మొత్తం ర్యాలీలో తిరిగి జగనన్నకు మద్దతుగా నిలవడం జరిగినది. భారీ ర్యాలీగా మండల కేంద్రం వీధులు మీదుగా తరలి వెళ్లి ప్రజలను కలుసుకుని వారికి అభివాదం చేసి జగనన్నకు మరీ అవకాశం ఇచ్చి ముఖ్యమంత్రిగా దేవించాలని అందుకు మీరంతా వచ్చే సోమవారం జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఏకపక్షంగా ఓటు వేసి భారీ విజయాన్ని అందించేందుకు అంతా సిద్ధంగా ఉండాలని కోరుతూ వారిని అభ్యర్థించారు. తనకు మళ్లీ ఎమ్మెల్యే గా మరో అవకాశం ఇచ్చి జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకోవాలని పిలుపు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయ నతో పాటు రాష్ట్ర టిడ్కో చైర్మన్ జమాన ప్రసన్నకుమార్ రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యులు కొయ్యాన శ్రీవాణి, జెడ్పీటీసీ మామిడి బాబ్జీ, స్థానిక ఎంపిటిసి సభ్యులు బురిడీ కుసుమ సూర్యనారాయణ, సవ రాపు గౌరీ కిరణ్, సీనియర్ నాయకులు ఆర్వి, సవరాపు రామా రావు, పిఎసిఎస్ చైర్మన్ కుర్మారావు, నాయకులు సురేష్, శంకరరావు, జెసిఎస్ కన్వీనర్ ఉపద్రష్ట సురేష్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు బొంగు చిట్టి రాజు, ఎంపీపీ ప్రతినిధి బలగ శ్రీరాములు నాయుడు, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# టీడీపీ లోకి జీవీఎంసీ కో ఆప్షన్ సభ్యురాలు కొప్పల ప్రభావతి

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): అధికార వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కి చెందిన జీవీఎంసీ కో ఆప్షన్ సభ్యురాలు కొప్పల ప్రభావతి, ఆమె భర్త, వైసీపీ నాయకులు కొప్పల రమేష్ వారి సహచరులు తెలుగు దేశం పార్టీ తీర్థంబుచ్చుకొన్నారు. ఎన్నికల ప్రచారం లో భాగం గా విశాఖ కు వచ్చిన తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సమక్షం లో టీడీపీ లోకి చేరారు. వారికి చంద్రబాబు నాయుడు పార్టీ



కండువాలు వేసి పార్టీ లోకి సాదరం గా ఆహ్వానించారు.

వారితో పాటు భీమిలి మున్సిపల్ మాజీ కౌన్సిలర్ అర్జి శంకరరావు, నాయకులు తెడ్లాపు చంటి, రాజేష్ తదితరులు ఉన్నారు. కాగా కార్యక్రమం లో కూటమి భీమిలి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు, కూటమి ఎంపి అభ్యర్థి ఎం భరత్, పార్టీ భీమిలి నియోజక వర్గ ఇంచార్జి కోరాడ రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

విశాఖ సమాచారమ్
ప్రతులకు, ప్రకటనలకు
సెల్: 9393949345, 8247526179

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా మలేరియా అధికారి(డిఎంఓ) డాక్టర్ టి. జగన్ మోహనరావు పిలుపునిచ్చారు. పట్టణంలో 15,18 వార్డులో డ్రైడే కార్యక్రమాన్ని ఆయన శుక్రవారం పరిశీలించారు.ఇంటి పరిసరాల్లో,నిల్వ ఉన్న నీటిలో దోమల లార్వా ఎక్కడైనా వృద్ధి చెందుతుందా అని వైద్య సిబ్బంది తో కలిసి పరిశీలించి, పారబోయించారు.ఈ సందర్భంగా డాక్టర్ జగన్మోహన్ స్థానికులకు జ్వరాలు,దోమల నియంత్రణ అంశాలపై అవగాహన కల్పించారు. జ్వరాలు ప్రబలడానికి దోమలు ప్రధాన కారణమని, నీరు ఎక్కువ కాలం నిల్వ ఉంటే అందులో దోమల లార్వా వృద్ధి చెందుతుందని వాటిని ఎప్పటికప్పుడు తొలగించాల్సిన అవసరం ఉందని,ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండటానికి ఆస్కారం ఉన్న ఉపయోగంలో లేని వస్తువులు,పాడైన ప్లాస్టిక్ వస్తువులు, టైర్లు లేకుండా చూసుకోవాలని,కాల్వల్లో చెత్తాచెదారం వేయరాదని అన్నారు. ఇళ్ళల్లో వాడే ఫ్రిజ్ వెనుక ట్రే లలో చేరిన నీటిని ప్రతీ వారం తొలగించాలన్నారు.ప్రతీ ఒక్కరూ డ్రైడే పాటిస్తూ,పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల దోమల వ్యాప్తి తగ్గి మలేరియా,డెంగ్యూ,ఫైలేరియా తదితర జ్వరాలు ప్రబలకుండా ఉంటాయన్నారు. అనంతరం ఆయన వేసవి రీత్యా వడదెబ్బ,డీహైడ్రేషన్ కు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరిస్తూ వైద్య సిబ్బంది చే వారికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ పుష్ప, ఏఎన్ఎం లు నారాయణమ్మ,రామలక్ష్మి, అంగన్వాడీ టీచర్స్ భారతి,కుమారి, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆహ్వానం
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం - భాషా సాంస్కృతిక శాఖ
జి.వి.ఆర్. కల్చరల్ ఫౌండేషన్
హంస పురస్కార గ్రహీత, నృత్య గురువు డా॥ మద్దాళి ఉషాగాయత్రి కేంద్ర సంగీత నాటక అకాడమి పురస్కారం స్వీకరించిన సందర్భంగా
ఆత్మీయ సత్కారం
కిన్నెర కార్యదర్శి శ్రీ మద్దాళి రఘురామ్ రచించిన
తెలుగు ప్రముఖుల అభిమానిగా... (కవితా సంపుటి)
గ్రంథావిష్కరణ
తెలుగు ప్రముఖుల అభిమానిగా... (కవితా సంపుటి) మద్దాళి రఘురామ్
16-05-2024 గురువారం సాయంత్రం 6 గం॥లకు రవీంద్రభారతి సమావేశ మందిరం (మొదటి అంతస్తు), హైదరాబాద్.
ముఖ్యఅతిథి: డా॥ కె.వి. రమణ, ఐ.ఎ.ఎస్. (రి) పూర్వ సలహాదారు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం
అధ్యక్షులు: ఆచార్య ఎన్. గోపి, పూర్వ ఉపకులపతి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం
విశిష్ట అతిథి: డా॥ వోలేటి పార్వతీశం ప్రముఖ సాహితీవేత్త
గౌరవ అతిథి: శ్రీమతి శైలజామిత్ర ప్రముఖ రచయిత్రి
కృతి స్వీకర్త: శ్రీ టి.బి.వి. అయ్యవారు పూర్వ ప్రిన్సిపాల్, చైతన్య జూనియర్ కాలేజ హైదరాబాద్
తొలిప్రతి స్వీకర్త: శ్రీ బి.వి.ఎస్.ఎస్. ప్రకాశరావు పూర్వ చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఆంధ్రప్రదేశ్
నంది అవార్డు గ్రహీత శ్రీమతి డి. సురేఖామూర్తి గారిచే లలిత సంగీత విభావరి
గుండిబండి వెంకటరెడ్డి, చైర్మన్ సెల్: 9849882783
వి.వి. రాఘవరెడ్డి, ప్రధాన కార్యదర్శి సెల్: 9866332738

ACE Advanced Centre for Endocrinology & Diabetes
One Stop solution for Diabetes, Obesity, Thyroid, PCOD
Dr K V Ravi Teja MD DM (PGI Chandigarh)
Diabetes & Thyroid Superspecialist
Hormones Expert
Get your Liver Health Checkup for Fat and Fibrosis
3 HOURS FASTING RECOMMENDED BEFORE SCAN
WITH THE MOST ADVANCED FIBROSCAN MACHINE
AT VIZAG'S BEST DIABETES AND HORMONES SUPERSPECIALITY HOSPITAL
MAY 11TH 2ND SATURDAY
TIMINGS : - 9:00 AM TO 5:00 PM
Who can benifit from Fibroscan ?
- Diabetes
- Obesity
- Blood Pressure
- Thyroid problems
- Alcholics
- Smokers
- Fatty liver Disease
- Hepatitis B & C
₹ 5[illegible]/-
₹ 500/-
www.acevizag.in
Opp. A. S. Raja College, Above Canara Bank, Sector - 10, M. V. P. Colony, Vizag - 530017.
Scan to Reach
Book Your Appointments
+91 81218 10028
+91 81218 20028

# రాష్ట్ర అభ్యున్నతి కోసం వైసిపికి విజయం చేకూర్చండి





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** నాణ్యమైన విద్య వైద్యం తో పాటు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత వైసీపీ ప్రభుత్వానికి దక్కుతుందని ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి అన్నారు. జీవీఎంసీ 82 వ వార్డు కార్పొరేటర్ మందపాటి సునీత జానకిరామరాజు ఆధ్వర్యంలో విజయరామరాజుపేటలో ప్రచార రథ కార్యక్రమం లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొనీ ప్రసంగించారు . 2019 ముందు 600 హామీలు ఇచ్చి హామీలు నెరవేర్చలేని టిడిపి అధినేత చంద్రబాబు తిరిగి సంక్షేమ పథకాల పేరుతో ప్రజల ముందుకు వస్తున్నారని ఆయన మాటలను నమ్మితే మోసపోతారని ఆయన అన్నారు. రైతులకు రుణమాఫీ చేస్తామని విద్యార్థులకు నిరుద్యోగ భృతి ఇస్తామని ఆయన ఇచ్చిన హామీలు ఏమయ్యాయో ప్రజలకు తెలుసు అన్నారు. సంక్షేమ పథకాలను రాజకీయాలకతీతంగా అమలు చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డి దేనని ఆయన అన్నారు. టిడిపి బిజెపి జనసేన కూటమి కి ఓటు వేస్తే విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీ కరణకు మద్దతు ఇచ్చినట్టేనని అన్నారు. ప్రైవేటీకరణకు వైసిపి వ్యతిరేకించడం వల్లే ఆగిందన్నారు. భవిష్యత్తులో రాష్ట్రం సర్వతోముఖ అభివృద్ధికి వైసిపి అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు . విద్యావంతుడైన భరత్ కుమార్ ను, నిజాయితీపరుడైన బూడి ముత్యాల నాయుడు అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సుబ్బారెడ్డి కోరారు . రాష్ట్ర మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అమలు చేస్తే సత్తా ఒక్క జగన్మోహన్ రెడ్డికి మాత్రమే ఉందని అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి వైసిపికి అఖండ విజయం చేకూర్చాలని కోరారు. కార్యక్రమంలో అనకాపల్లి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్, అనకాపల్లి పార్లమెంటు సభ్యురాలు బీసెట్టి వెంకట సత్యవతి ,రాష్ట్ర ఇన్ ల్యాండ్ వాటర్ వైస్ అథారిటీ బోర్డు చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్, డాక్టర్ విష్ణుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణలో సెక్టార్ అధికారులదే కీలక పాత్ర



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఎన్నికల ప్రక్రియ నిర్వహణలో సెక్టార్ అధికారుల పాత్ర కీలకమైనదని జిల్లా కలెక్టరు జిల్లా ఎన్నికల అధికారి రవి పట్టన్ శెట్టి అన్నారు. గురువారం ఆయన ఎస్.పి. కె.వి.మురళీ కృష్ణ తో కలసి జిల్లాలో చోడవరం, మాడుగుల, నర్సీపట్నం, పాయకరావు పేట, ఎలమంచిలి నియోజకవర్గ కేంద్రాలలో జరుగుతున్న సెక్టార్ అధికారుల శిక్షణా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సెక్టార్ అధికారులకు మినిస్టీరియల్ అధికారాలు ఉంటాయన్నారు. స్ట్రాంగ్ రూమ్ ల నుండి ఈవీఎంలు, ఇతర పోలింగ్ సామగ్రి పోలింగ్ సిబ్బందిని తీసుకు వెళ్లడం మొదలు, పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసి తిరిగి వారిని సరంజామాతో సహా రిసిప్షన్ కేంద్రాలకు సురక్షితంగా తీసుకు వచ్చే వరకు సెక్టార్ అధికారు బాధ్యత వహించాలన్నారు. రూట్ ఆఫీసర్ల సహకారంతో పోలింగ్ సిబ్బందిన బూత్ లకు చేర్చడం, వారికి అనువైన పరిస్థితులను కల్పించడం చేయాలన్నారు. అంతే కాకుండా మార్గమధ్యంలో ఎటువంటి ఇబ్బందులలు ఏర్పడినా వెంటనే పరిష్కరిచాలన్నారు. సెక్టార్ అధికారులకు వారి పరిధిలో నున్న ప్రదేశాలు, గ్రామాలలో గల వాతావరణ, రాజకీయ, శాంతి భద్రతల పరిస్థితి క్షుణ్ణంగా తెలిసి వుండాలన్నారు. పోలింగ్ సిబ్బందికి తగిన సూచనలు, సలహాలు ఇవ్వాలన్నారు. ప్రజలను, సిబ్బందిని సంయమనంతో ప్రోత్సాహించాలన్నారు. పోలింగ్ కు అనువైన పరిస్థితులను కల్పించడం తగు జాగ్రత్తలను తీసుకుంటూ పోలీసులకు సమాచారం అందించి పరిస్థితులను చక్కదిద్దాలన్నారు. పోలీసు సూపరింటెండెంట్ కె.వి. మురళీకృష్ణ మాట్లాడుతూ సెక్టార్ అధికారులు ముందుగా ఆయా ప్రాంతాలను పరిశీలించి పోలీసు వారికి తగిన సమాచారం అందించాలన్నారు. ఎపుడైనా ప్రకృతి వైపరీత్యాలు ఏర్పడినపుడు తగు సూక్ష్మబుద్ధితో వ్యవహరించవలసి వుంటుందన్నారు. సెక్టార్ అధికారికి పోలీసు వారు ఎల్లప్పుడూ అందుబాటులో వుంటారని చెప్పారు. అనవసర భయాలు లేకుండా పోలింగు సిబ్బందికి ధైర్యం కల్పిస్తూ ముందుకు నడిపించాలన్నారు. ఈ సమావేశాలలో నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, తాశీల్దార్లు, డిటిలు, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబును మర్యాద పూర్వకంగా కలిసిన విల్లూరి డాక్టర్ చక్రవర్తి, సాధికారిక సమితి సభ్యురాలు తిరుమల దేవి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబును గురువారం మర్యాద పూర్వకంగా కలిసి ముందస్తు శుభాకాంక్షలు తెలిపినట్లు తెలుగుదేశం విశాఖ టిడిపి పార్లమెంటు పార్టీ ఉపాధ్య క్షుడు విల్లూరి డాక్టర్ చక్రవర్తి,జీవీఎంసీ 33 వ వార్డు క్లస్టర్ ఇన్చార్జ్, టిడిపి రాష్ట్ర బీసీ గరవ సామాజిక వర్గం సాధికారిక సమితి సభ్యురాలు తిరుమల దేవి తెలిపారు. గురువారం విశాఖ పర్యటనకు వచ్చిన తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబును విశాఖపట్నం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో కలిసి గత 39 ఏళ్లుగా పార్టీ కి విధేయులుగా సేవలందించి ఇటీవలి ఎన్నికల్లో విశాఖ దక్షిణ శాసనసభ స్థానం కోసం దరఖాస్తు చేసుకున్నామని, కానీ కూటమి పొత్తుల కారణంగా తమకు అవకాశం లేదని గ్రహించి,అధిష్టానం ఆదేశాలమేరకు కూటమి అభ్యర్థి వంశీకృష్ణకు మద్దతు తెలిపి అయన విజయానికి కృషిచేస్తున్నామని తెలిపారు.త్వరలో ఏర్పాటుచేసే ప్రభుత్వంలో తమలో ఒకరికి శాసనమండలి లేదా రాష్ట్రస్థాయి పదవి కేటాయించాల్సిందిగా అధినేత చంద్రబాబుకు వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. సానుకూలంగా స్పందించిన చంద్రబాబు తగిన ప్రాధాన్యత కలుస్తానని హామీ ఇచ్చినట్లు చక్రవర్తి దంపతులు తెలిపారు.

# రాష్ట్రంలో కూటమిదే విజయ దుందుభి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** 2024 ఎన్నికల్లో తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి విజయదుందిబి మోగిస్తుందని నారా చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ మోడీ దేశంలో రాష్ట్రంలో విక్టరీ సాధించబోతు న్నారని, జగనాసుర వధకు ఓటర్లు తీర్పునివ్వబోతున్నారని, అన్ని వర్గాలను మోసగించిన ఏకైక ముఖ్యమంత్రిగా జగన్ మోహన్ రెడ్డి ముద్రపడ్డారని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు శుక్రవారం విలేకరుల సమావేశంలో వైసీపీ ప్రభుత్వం పై విరుచుకుపడ్డారు. కూటమి మేనిఫెస్టోను చూసి జగన్ కు నిద్ర పట్టడం లేదని, ఓటర్లు ఎక్కడ కూటమి అభ్యర్థులకు ఓటు వేసేస్తారో అని ఆందోళనలో జగన్ రెడ్డి ఉన్నారని, పథకాలకు 1,62,342 లక్షల కోట్లు ఎక్కడినుండి తెస్తారని చంద్రబాబు నాయుడును ప్రశ్నిస్తున్నారని, పరిపా లన అనుభవం లేకపోవడంతో, ఇటువంటి చిల్లర విమర్శలు చేస్తున్నారని వెంకటరావు ఎద్దేవా చేశారు. 2014 నుండి 19 వరకు122 సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వంకు ఉందని అది తెలియని అసమర్ధ ముఖ్యమంత్రి జగన్ అని వెంకటరావు మండి పడ్డారు. సిడిఎస్ మాజీ చైర్మన్ కోట్ని ఉమా మాట్లాడుతూ మహిళా సాధికారత కోసం, సమాజంలో ఆర్థిక అసమానతలు లేకుండా మగవారితో సమానంగా సమాజంలో తలెత్తుకునే విధంగా మహిళలను తీర్చిదిచ్చిన వ్యక్తి చంద్రబాబు అని ఉమా అన్నారు. టౌన్ మహిళా సమైక్య అధ్యక్షురాలు కాయల ప్రసన్న లక్ష్మి మాట్లాడుతూ డ్వాక్రా మహిళలకు వైసిపి ప్రభుత్వం ఇచ్చిన హామీలు సక్రమంగా అమలు చేయలేదని రుణమాఫీ పేరుతో కొంతమందికే లబ్ధి చేకూరే విధంగా ఉన్నాయని, రుణాలు చెల్లించిన సభ్యులకు వైసిపి ప్రభుత్వం వల్ల ఎటువంటి ప్రయోజనం కలగలేదని ప్రసన్నలక్ష్మి అన్నారు. తెలుగు మహిళా టౌన్ మాజీ అధ్యక్షురాలు బీశెట్టి హేమ కూటమి మేనిఫెస్టో వల్ల సూపర్ సిక్స్ పథకాల వల్ల ప్రతి కుటుంబానికి రాబోయే ప్రభుత్వం వల్ల లబ్ధి చేకూరుతుందని, బస్సుల్లో ఉచిత ప్రయాణం, సంవత్సరానికి 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తారని హేమ అన్నారు. శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం మాజీ డైరెక్టర్ కూరాకుల భారతి మాట్లాడ ుతూ 50 సంవత్సరాలు వయస్సున్న వారందరికీ 4000 పెన్షన్ ఇవ్వడం జరుగుతుందని, ప్రస్తుతం 3000 ఇస్తున్న పెన్షన్ 4000 రూపాయలు ఇస్తారని ప్రతి నెల ఇంటి వద్ద ఇచ్చే ఏర్పాట్లు చేస్తున్నారని భారతి తెలిపారు.

# కంట్రోల్ రూం నుండి పోలింగ్ శాతం నమోదు



**విజయనగరం:** కంట్రోల్ రూం నుండి ఎన్నికల పోలింగ్ శాతాన్ని నమోదు చేయడానికి సెక్టార్ వారీగా ప్రత్యేక సిబ్బందిని నియమించినట్లు జిల్లా ఎన్నికల అధికారి నాగలక్ష్మి తెలిపారు. పోలింగ్ రోజున ప్రతి 2 గం టలకు పోలింగ్ శాతాన్ని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారికి రిపోర్ట్ చేయవలసి ఉంటుందని తెలిపారు. జిల్లా పరిషత్ డిప్యూటీ సి.ఈ.ఓ ఓవరాల్ ఇంచార్జ్ గా వ్యవహరిస్తారని, సెక్టార్ వారీగా సేకరించిన సమా చారాన్ని కన్సాలిడేట్ చేసి అందిం చడానికి ఒక ప్రత్యేక టీం ను నియ మించినట్లు తెలిపారు. ఈ బృందాలు పోలింగ్ రోజుకు ముందే అనగా 12 వ తేదీనే కంట్రోల్ రూం లో రిపోర్ట్ చేయాలనీ ఆదేశించారు. కంట్రోల్ రూం 24/7 పనిచేస్తుందని, సంబం ధిత సెక్టార్ అధికారుల, రూట్ ఆఫీసర్ల ఫోన్ నెంబర్లను నియోజకవర్గం వారీగా తీసుకొని, సమాచారం ఆల స్యం కాకుండా పోల్ పర్సెంటేజ్ తో పాటు ఎక్కడైనా ఎలాంటి అవాం చనీయ సంఘటనలు జరిగినా వెంటనే తెలియజేయాలని ఆదేశాలు జారీ చేసారు. పోల్ డే ముందు రోజున పోలింగ్ స్టేషన్లకు ఎన్నికల సిబ్బంది హాజరు , మాక్ పోలింగ్ ప్రారంభం , ఓటర్ టర్న్ అవుట్ తదితర వివ రాలను పోలింగ్ స్టేషన్ వారీగా, నియో జక వర్గం వారీగా రిపోర్ట్ చేయాలనీ, అదే విధంగా పోలింగ్ ముగిసిన సమా చారాన్ని అందించాలని సూచించారు. పోలింగ్ అనంతరం రిసెప్షన్ సెంటర్ కు చేరే వరకు ఎప్పటికప్పుడు సమా చారాన్ని కంట్రోల్ రూం నుండి అం దించాలని తెలిపారు. పోలింగ్ శాతాన్ని పోల్ డే మేనేజమెంట్ సిస్టం యాప్ లో కూడా నమోదు చేయాలనీ తెలి పారు. ఆర్.ఓ లు, ఈఆర్ఓలు కంట్రో ల్ రూం సిబ్బందికి సహకరించి సమా చారాన్ని అందించాలని సూచించారు.

# 1640 లీటర్లు బెల్లం పులుపు ధ్వంసం, అక్రమ మద్యం స్వాధీన పరుచుకున్న పోలీసులు




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఆదేశాలతో పోలీసు అధికారులు, సిబ్బంది గురువారం మద్యం, గంజాయి, జూదం తదితర అసాంఘిక కార్యకలాపాలపై దాడులు నిర్వహించి, రోడ్డు ప్రమాదాల నివారణకు ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేశారు. నాతవరం మండలం, గన్నవరం మెట్ట జంక్షన్ పోలీసులకు రాబడిన సమాచారం మేరకు సిబ్బందితో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా పోలీసులను చూసి తప్పించుకునే క్రమంలో ఒక నిందితుడు పట్టుబడ్డాడు. అతని బ్యాగును తనిఖీ చేయగా 4 కేజీల గంజాయి లభ్యమయ్యింది. అక్రమ రవాణా కు పాల్పడుతున్న నిందితుడిని మధ్యవర్తులు సమక్షంలో అరెస్టు చేసి, , గంజాయిని, 1 మొబైల్ ఫోన్ ను నాతవరం పోలీసులు స్వాధీన పరుచుకున్నారు.ప్రజలకు దిశా యాప్ పట్ల అవగాహన కల్పించి, 100 మందితో యాప్ డౌన్లోడ్ చేయించారు.

6,03,829 మంది తో యాప్ ను డౌన్లోడ్ చేయించగా, 2,13,917 మందితో రిజిస్ట్రేషన్ చేయించారు.జిల్లా పోలీసులు, సెబ్ అధికారులు దాడి చేసి, 19 కేసులు నమోదు చేసి, 19 మంది నిందితులను అదుపులోనికి తీసుకుని,54 లీటర్ల అక్రమ మద్యం,10 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకుని,1640 లీటర్ల బెల్లం పులుపును పోలీసులుధ్వంసం చేశారు.

ఎస్పీ ఆదేశాలతో సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టాలని, పోలింగు కేంద్రాలను సందర్శించి, గ్రామస్తులతో సమావేశమయ్యి ఎన్నికలకు సంబంధించి గ్రామస్తులకు అవగాహన కల్పించడం, ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో కేంద్ర పోలీస్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ లు నిర్వహించి, స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకొనేలా ప్రజల భద్రతకు భరోసా కల్పించాలని అధికారులను ఆదేశించారు.

# 18 వ వార్డు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఈరోజు విశాఖ తూర్పు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద తెలుగుదేశం పార్టీ తూర్పు నియోజకవర్గం అభ్యర్థి వెలగపూడి రామకృష్ణ బాబు, తెలుగుదేశం పార్టీ నాయకుల అక్కరమాని వెంకటరావు చేతుల మీదుగా కండువా కప్పుకుని తెలుగుదేశం పార్టీలో చేరిన 18 వ వార్డు వైకాపా ఇన్చార్జ్ పుక్కేళ్ల ధనలక్ష్మి శంకర్ గారు పార్టీలోకి ఆహ్వానించిన 18 వ వార్డు తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్ గోలగాని మంగ వేణి గోల రావు, మత్స్యకార నాయకులు పేర్లమసాను కారి రామారావు, కోవిరి నూకరాజు మరియు మత్స్యకారు గ్రామ పెద్దలు యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ధర్మానుష్ఠాన మహత్త్యం

ఒకసారి .... మహానుభావులు కంచి కామకోటి పీఠాధిపత్యము వహించిన ప్రాత:స్మరణీయులు 'నడిచే దైవం' శ్రీ శ్రీ శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి మహాస్వామి వారు పశ్చిమ గోదావరి జిల్లా పర్యటనకు వచ్చారు.

ఒక బ్రాహ్మణుడు ధర్మానుష్ఠానము అంటే ధర్మానుష్ఠానమే అనేలా చేసేవాడు.

ఆయనకి పరమాచార్యని దగ్గరగా చూడాలి అని కోరిక! రెండు రోజులు ఆయన విడిది చేసిన చోటుకి వెళ్ళాడు. విపరీతమైన జనము వచ్చారు స్వామివారిని దర్శించుకోవడానికి. దూరమునుండి చూసి ఆయన దగ్గరకి ఎలా వెడతాను ఆయన మనతో ఎందుకు మాట్లాడతారు. వెళ్ళడము అనవసరము అని ఇంటికి వెళ్ళిపోయి ఇక్కడనుండే ఒక నమస్కారము అని పడుకున్నాడు.

పరమాచార్యస్వామి తెల్లవారు ఝామున రెండు గంటల వేళ ఎవరికీ చెప్పకుండా బయలు దేరి గబగబా కాలినడకన ఆ బ్రాహ్మణుడి ఇంటికి వెళ్ళారు.

ఆయనకి ఇల్లు ఎలా తెలుసు అనుకోకూడదు. ఆయన పరబ్రహ్మ స్వరూపులు, త్రికాల వేది ఆయనకి తెలియనిది ఉండదు.

తిన్నగా బ్రాహ్మణుడి ఇంటిముందు వెళ్ళి నిలుచున్నారు. ఆయన ఇల్లాలు కళ్ళాపి చల్లడానికి బయటికి వచ్చింది. కళ్ళాపి చల్లి పక్కకు చూస్తే చలికాలము అవడము వలన మహా స్వామి ముడుచుకుని కూర్చుని జపము చేసుకుంటున్నారు.

ఆమె హడలిపోయింది. నడిచే దేవుడని పేరుగాచిన వ్యక్తి, ప్రపంచ ములో కొన్ని కోట్లమంది ఆయన గారి పాదములను తలచుకుని నమస్కరి స్తారు. అటువంటి వారు తన ఇంటి అరుగు మీద కూర్చుని ఉన్నారు.

పరుగున ఇంట్లోకి వెళ్ళి భర్తని పిలిచింది. నిద్ర మంచము మీద నుండి దూకి బయటికి వచ్చి నేలమీద సాష్టాంగపడి నమస్కరించి ఏడుస్తూ "మహానుభావా మా ఇంటికి మీరు వచ్చారా" అన్నారు.

ఆయన అతణ్ణి చూసి "రెండు రోజులుగా నా దగ్గరకి వస్తున్నావుగా. ఈయన దగ్గరకు వెళ్ళగలనా మనని పలకరిస్తారా అనుకున్నావు. ధర్మాను ష్ఠానము చేసేవాడి దగ్గరకు నేను రాను అనుకున్నావు అందుకే నేనే వచ్చాను" అన్నారు.

ఇది తణుకు వద్ద జరిగినది ఈ సంఘటన.

మహాత్ముల దృష్టిలోకి ఏదో చేస్తే వెళ్ళగలము అనుకోకూడదు. పటాటోప ముల‌కు వారి ఆకర్షితులు కారు.

ఏ మూల కూర్చుని ధర్మానుష్ఠానము చేస్తున్నా మహాత్ముల దృష్టిలోకి వెళ్ళి తీరుతారు.

సత్పురుషుల దృష్టిలో పడటము జీవితములో గొప్ప అదృష్టము.

వాళ్ళు పేరు పెట్టి పిలిస్తే అంతకన్నా అదృష్టము ఇంకోటి లేదు.

అపార కరుణాసింధుం జ్ఞానదం శాంతరూపిణం

శ్రీ చంద్రశేఖర గురుం ప్రణమామి ముదావహం ॥

# రాజకీయ విలువలకు ప్రాణ ప్రతిష్ఠ చేయండి



రాజకీయం అంటే ప్రజలను కాపాడేందుకు, సుస్థిరమైన పరిపాలనను అందించేందుకు, నిర్వచించబడిన ఒక విలువలు కలిగిన పరిపాలనా విధానం.

ఇటువంటి విలువలను కాపాడాలి అంటే రాజకీయాలలో ఉండే వ్యక్తులు నిస్వార్థపరులుగాను, ప్రజల ఆస్థులకు రక్షకులుగాను, ధర్మబద్ధమైన పాలకులుగాను, అవినీతిని దరిజేరనివ్వనివారు గాను, ప్రజల కోసం అహోరాత్రులు రోడ్డుపై నిలబడి పనిచేయగలిగేవారు అయి ఉండాలి.

ప్రస్తుతం రాజకీయం ఎలా ఉందో అందరికీ తెలుసు. దానిని అలాగే కొనసాగనిస్తే దేశం అధోగతి పాలవుతుంది. ప్రజలు ధన, మాన, ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉంది.

ఇప్పటికే దేశం రాజకీయ నాయకుల కారణంగా అనేక రకాల అసమానతలకు గురి అవుతోంది. మత విద్వేషాలు, వర్గపోరాటాలు, కుల వైషమ్యాలు పెచ్చుమీరిపోయాయి.

లంచగొండితనం, మోసం, వంచన, అక్రమాలు, దౌర్జన్యాలు నిరంతరం పత్రికల ద్వారా సాక్షాత్కరిస్తున్నాయి.

నిరుద్యోగం, పనులు దొరకకపోవడం, నైపుణ్యలేమి, క్రమశిక్షణాలోపం, ఆలోచించగలిగే తెలివితేటలు లేకపోవడం, యువతరానికి జ్వరంలా పట్టిపీడిస్తున్నాయి.

ఈ నేపథ్యంలో రాజకీయ ప్రక్షాళనకు, యువతరం ద్వారా రాష్ట్రానికి, అనంతరం దేశవ్యాప్తంగా నూతన రాజకీయ విధానాలు ప్రసాదించడానికి జై భారత్ నేషనల్ పార్టీ ఆవిర్భవించింది. దిక్కుతోచని వారికి, బాధితులకు, అభాగ్యులకు కరదీపికగా టార్చ్‌లైట్ గుర్తుతో ఈ ఎన్నికలలో వివిధ శాసనసభ స్థానాలకు పోటీ చేస్తోంది.

జై భారత్ నేషనల్ పార్టీ అధ్యక్షులు, నిజాయితీకి నిలువెత్తు రూపం, పూర్వపు ఐపీఎస్ అధికారి **శ్రీ వి.వి.లక్ష్మీనారాయణ** గారు విశాఖ ఉత్తర నియోజకవర్గం నుండి శాసనసభకు పోటీ చేస్తున్నారు.

ఇదే నియోజకవర్గం నుండి ప్రధాన పార్టీల అభ్యర్థులు, స్వతంత్ర అభ్యర్థులు కూడా పోటీలో ఉన్నారు.

**శ్రీ వి.వి.లక్ష్మీనారాయణ** గారిని అత్యధిక సంఖ్యలో ప్రజలు ఓట్లు వేసి గెలిపించడం ద్వారా విశాఖ ఉత్తర నియోజకవర్గం ఒక మోడల్ నియోజకవర్గంలా దేశ ప్రజల దృష్టిని ఆకర్షించేందుకు మీ సహకారాన్ని అభ్యర్థిస్తున్నాం.

జై భారత్ నేషనల్ పార్టీ రానున్న నగర పాలక సంస్థ ఎన్నికలలో కీలకపాత్ర పోషించబోతోంది. రాజకీయాల పట్ల ఆసక్తి కలిగిన యువతీ యువకులకు, యువ ఇంజనీర్లకు, వైద్యులకు, న్యాయవాదులకు, త్వరలోనే నిరంతర రాజకీయ శిక్షణా కార్యక్రమాలు నిర్వహించబడతాయి. ఈ పార్టీ పూర్తిస్థాయిలో విజయం సాధించేంత వరకు అభిమానులమైన మేము అండగా నిలుస్తామని, దేశ రాజకీయాలలో న్యాయాన్ని, నీతిని నిలబెట్టేందుకు సర్వశక్తులు అర్పిస్తామని ప్రమాణం చేస్తున్నాము.

**మీరు కూడా మాతో కలవండి. మంచి మార్పు కోసం చేయి కలపండి.**

**నిశ్శబ్దంగా మీ ఓటును టార్చ్‌లైట్ గుర్తుపై నొక్కండి.**

**నిజాయితీకి ప్రాణ ప్రతిష్ఠ చేయండి.**

జై భారత్ పార్టీ

బ్యాటరీ టార్చ్
గుర్తుకే మన ఓటు

VOTE FOR JD

ఇట్లు

**జై భారత్ నేషనల్ పార్టీ అభిమానులు మరియు కార్యకర్తలు.**

## ఆచార్య జర్ర అప్పారావుకు చందు సుబ్బారావు సాహిత్య సేవా పురస్కారం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆచార్య చందు సుబ్బారావు లిటరరీ & కల్చరల్ ట్రస్ట్ ప్రతి యేట ఇస్తున్న సాహిత్య సేవా పురస్కారం 2024 సం.నకు గానూ ఆంధ్ర విశ్వ విద్యాలయం తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య జర్ర అప్పారావుకు ఇవ్వాలని ట్రస్ట్ కమిటి నిర్ణయించిందని, ట్రస్ట్ చైర్మన్ ఆచార్య కె యస్. చలం,కార్యదర్శి ఉప్పల అప్పలరాజు ఓ ప్రకటనలో తెలిపారు.

తెలుగు సాహిత్యానికి - సంస్కృతికి పట్టుగొమ్మగా విలసిల్లిన ఆంధ్ర విశ్వ విద్యాలయం తెలుగుశాఖ చాలాకాలం తరువాత జనం నోళ్ళలో నానుతోంది. అందుకు కారణం ఆశాఖ కొంత కాలంగా గురజాడ ,గిడుగు, తాపీ ధర్మారావు వంటి తెలుగు వైతాళికులను గుర్తు చేస్తూ అనేక సదస్సులు - సమావేశాలూ ఏర్పాటు చేస్తుంది. దీని వెనుక తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య జర్ర అప్పారావు కృషి, నిబద్ధత వుంది. చాలాకాలం తరవాత విశాఖ భూమి పుత్రుడు తెలుగు శాఖ అధ్యక్షుడయ్యాడు. తన మూలాలు వెలుగు చూసేలా కృషి చేస్తున్నాడు. ఆయన్ని ప్రోత్సహించి పదిమందికీ స్ఫూర్తినిచ్చేందుకు చందు సుబ్బారావు సాహితీ పురస్కారాన్ని ఆచార్య జర్రా అప్పారావుకి ఈనెల 18వ తేదీన విశాఖ పౌరగ్రంథాలయంలో చందు ట్రస్ట్ నిర్వహించే సభలో అందిస్తారు. ఈ సభకు పూర్వ యుపిఎస్సి సభ్యులు , ట్రస్ట్ చైర్మన్ ఆచార్య కె. ఎస్. చలం అధ్యక్షత వహిస్తారు. ఆది కవి నన్నయ విశ్వవిద్యాలయం పూర్వ వైస్ చాన్సలర్ ఆచార్య ముర్రు ముత్యాలనాయుడు ముఖ్య అతిధిగా పాల్గొంటారు. ఆచార్య చందు సుబ్బారావు సందేశమిస్తారు. ఆచార్య జర్రా అప్పారావు గూర్చి ఆచార్య వెలమల సిమ్మన్న ప్రసంగిస్తారు. ఈ అవార్డుకుగాను 10 వేల రూపాయలు, శాలువతో సత్కరించి, ఒక జ్ఞాపికను అందజేస్తారని ప్రకటించడమైనది.

గతంలో ఈ పురస్కారం పొందినవారు ప్రజాకవి వంగపండు ప్రసాదరావు, శిఖామణి,పద్మశ్రీ కొలకలూరి ఇనాక్, గోరెటి వెంకన్న ప్రొఫెసర్ సాతుపాటి ప్రసన్నశ్రీ డా. డి.వి. సూర్యారావు వున్నారని పేర్కొన్నారు.

## రాహుల్ గాంధీకి అదానీ, అంబానీ డబ్బులిస్తే మీరేం చేస్తున్నారు?: మల్లికార్జున ఖర్గే ప్రశ్న

రాహుల్ గాంధీకి అదానీ, అంబానీలు డబ్బులు ఇచ్చారని ప్రధాని మోదీ విమర్శలు చేస్తున్నారని, అదే నిజమైతే సీబీఐ, ఈడీ, ఐటీ ఏం చేస్తున్నాయని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రశ్నించారు. హైదరాబాద్‌లో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీని చూసి ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాలు భయపడుతున్నారని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ తమకు అసలు పోటీనే కాదని కొంతమంది పదేపదే విమర్శలు చేస్తున్నారని విమర్శించారు. నల్లధనం వెలికితీస్తానని ప్రగల్భాలు పలికి దానిని నెరవేర్చలేదన్నారు. నల్లధనం ప్రయోజనాలను తన మిత్రులకే అందించారని విమర్శించారు.

అసెంబ్లీ ఎన్నికల్లో తాము ఇచ్చిన ఎన్నో హామీలను అమలు చేశామన్నారు. ఎన్నికల కోడ్ కారణంగా కొన్నింటిని అమలు చేయలేకపోయినట్లు చెప్పారు. రైతుబంధు నిధులను రైతుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. పంట నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లిస్తామన్నారు. బీజేపీ చేసిన అభివృద్ధి గురించి చెప్పుకొని ఓట్లు అడగడం లేదని, తమ పార్టీపై నిందలు మోపడం ద్వారా ఓట్లు అడుగుతోందని విమర్శించారు. అధిక విడతల్లో ఎన్నికల నిర్వహణ వల్ల ఎవరికీ ఉపయోగం లేదని విమర్శించారు. అయితే ఎన్నికల కమిషన్ విధానాల మేరకు అందరూ నడుచుకోవాల్సిందే అన్నారు.

## భారత్‌ను అభివృద్ధి దిశగా మరింత ముందుకు తీసుకెళ్లడం: కిరాణా స్టోర్‌లు బీ2బీ ఈ-కామర్స్ ఆఫర్‌లను స్వీకరించడానికి గల ఆరు కారణాలు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆధునిక డిజిటల్ యుగంలో భారతీయ రిటైల్‌కు మూలస్తంభమైన కిరాణా స్టోర్‌లు స్థిరమైన అడ్డంకిని ఎదుర్కొంటున్నాయి. వేగంగా అభివృద్ధి చెందుతున్న మార్కెట్ అనుగుణంగా. వ్యక్తిగతీకరించిన కస్టమర్ సేవలు, సౌకర్యాలు అందించడంలో కిరాణా యజమానులు రాణిస్తున్నప్పటికీ, సంప్రదాయ వ్యాపార పద్ధతులు కొన్నిసార్లు పురోగతికి ఆటంకం కలిగిస్తాయి. అదృష్టవశాత్తూ బీ2బీ ఈ-కామర్స్ ప్లాట్‌ఫారమ్‌లు కిరాణా స్టోర్‌లలో కార్యకలాపాలను క్రమబద్ధీకరించడానికి, సామర్థ్యాన్ని పెంచడానికి పోటీతత్వ ప్రయోజనాన్ని పెంపొందించడానికి శక్తివంతమైన పరిష్కారాలను అందిస్తున్నాయి. కిరాణా స్టోర్‌లకు బీ2బీ ఈ-కామర్స్ అందించే ఆరు ప్రాథమిక ప్రయోజనాలు కలవు.

మెరుగైన సామర్థ్యం, తగ్గిన కార్యాచరణ ఖర్చులు: హోల్‌సేల్ వ్యాపారులతో బేరమాడడం, రద్దీగా ఉండే మార్కెట్‌లలో తమ కార్యకలాపాలు నిర్వహించడంమరియు దుకాణానికి సరుకులను రవాణా చేయడం వంటి వాటితో గడిపిన సమయాన్ని ఊహించుకోండి. ప్లాట్‌ఫారమ్‌లు ఇలాంటి ఇబ్బందులను తొలగిస్తాయి. షెడ్యూల్ చేయబడిన డెలివరీల కోసం ఎంపికలతో పాటు విలువైన సమయాన్ని ఆదా చేయడంతోపాటు కొన్ని క్లిక్‌లతో ఆర్డర్‌లను ఉంచవచ్చు. ఇది కిరాణా యజమానులు కస్టమర్ సేవపై దృష్టి పెట్టడానికి మరియు స్థానిక నివాసితులతో సంబంధాలను ఏర్పరచుకోవడానికి మరియు మర్చండైజింగ్ మరియు స్టాఫ్ మేనేజ్‌మెంట్ వంటి ఇన్-స్టోర్ కార్యకలాపాలపై ఎక్కువ సమయాన్ని వెచ్చించడానికి అనుమతిస్తుంది.

విస్తృత ఎంపిక మరియు సరసమైన ధరలు: సాంప్రదాయకంగా, కిరాణా స్టోర్‌లు పరిమితమైన స్థానిక పంపిణీదారులపై ఆధారపడతాయి, అయితే బీ2బీ ప్లాట్‌ఫారమ్‌లు డిజిటల్ మార్కెట్‌ప్లేస్‌గా పనిచేస్తాయి, దేశవ్యాప్తంగా సరఫరాదారుల యొక్క విస్తృత నెట్‌వర్క్‌తో వాటిని కనెక్ట్ చేస్తాయి. ఇది కొత్త బ్రాండ్‌లు మరియు కొత్త కస్టమర్‌లను ఆకర్షించగల ప్రత్యేక వస్తువులతో సహా విస్తారమైన ఉత్పత్తులకు తలుపులు తెరుస్తుంది. వివిధ పంపిణీదారుల నుండి ధరలను సరిపోల్చగల సామర్థ్యం బీ2బీ ప్లాట్‌ఫారమ్ ద్వారా బల్క్ బైయింగ్ పవర్ ద్వారా మరింత ఖర్చును ఆదా చేయడంలో సహాయపడుతుంది.

మెరుగైన ఇన్వెంటరీ మేనేజ్‌మెంట్ ద్వారా అత్యుత్తమ మూలధన వినియోగం: అధిక డిమాండ్ ఉన్న వస్తువులు అయిపోవడం లేదా మూలధనాన్ని కట్టడి చేసే అధిక స్టాక్‌తో భారం పడడం వంటి సవాలు లాభాలను గణనీయంగా ప్రభావితం చేస్తుంది. బీ2బీ ప్లాట్‌ఫారమ్‌లు రియల్ టైమ్ ఇన్వెంటరీ ట్రాకింగ్ టూల్స్ మరియు అమ్మకాల డేటా ఆధారంగా ఆటోమేటెడ్ ఇన్వెంటరీ రీఆర్డరింగ్ వంటి విలువైన వనరులను అందిస్తాయి. ఈ వ్యూహాత్మక విధానం స్టాక్‌అవుట్‌ల ప్రమాదాన్ని తగ్గిస్తుంది మరియు అమ్మకాల అవకాశాలను మరింత మెరుగుపరుస్తుంది, మూలధనం యొక్క సరైన వినియోగాన్ని మరియు లాభదాయకతను పెంచుతుంది.

డేటా-ఆధారిత నిర్ణయాధికారం: కొన్ని బీ2బీ ప్లాట్‌ఫారమ్‌లు కేవలం ఆర్డర్ ప్రాసెసింగ్‌కు మించి ఉంటాయి మరియు కిరాణా యజమానులకు సమర్థవంతమైన విశ్లేషణ సాధనాలను అందిస్తాయి, ఇవి విలువైన అంతర్దృష్టులను అందించగలవు:

అత్యధికంగా అమ్ముడైన ఉత్పత్తులు మరియు స్థానిక కొనుగోలు ధోరణులపై డేటా, కస్టమర్ ప్రాధాన్యతలకు అనుగుణంగా వారి జాబితాను రూపొందించడానికి వీలు కల్పిస్తుంది.

## జగనన్న ప్రభుత్వం మరలా రావాలి...



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** జగనన్న ప్రభుత్వం మరల రావాలని గ్రామీణ ఉపాధి హామీ మహిళలు అంటున్నారు. మేజర్ పంచాయతీ పరవాడ గ్రామం లో వై.ఎస్.ఆర్.సి.పి నాయకులు శుక్రవారం గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా పని చేస్తున్న కూలీలు వద్దకు వెళ్లి వారితో కలిసి అల్పాహార విందు చేసి సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా రాష్ట్ర సీఈసీ సభ్యులు పైల శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రామునాయుడు , పరవాడ ఉప సర్పంచ్ బండారు రామారావు ఆధ్వర్యంలో ప్రచారం లో పాల్గొని ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ మహిళలు తమకు వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం లో ఎంతో మేలు జరిగిందని, మహిళలు కు అధిక ప్రాధాన్యత ఇస్తున్న పార్టీ వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అని, ప్రతి సంక్షేమ పథకాలు మా మహిళల ఖాతాలు లో వేస్తున్నారని చెప్పుకొచ్చారు. పెందుర్తి వై.ఎస్.ఆర్.సి.పి అసెంబ్లీ అభ్యర్థి గా అన్నంరెడ్డి అదీప్ రాజ్, అనకాపల్లి పార్లమెంట్ అభ్యర్థి గా పోటీ చేస్తున్న బూడి ముత్యాల నాయుడు లను మే 13 న జరగబోయే ఎన్నికల్లో ఎంపీ, ఎమ్మెల్యే ఓటును ఫ్యాన్ గుర్తు పై వేసి అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని కోరారు. పేద ప్రజలకు మేలు చేసే ప్రభుత్వం వైయస్సార్ పార్టీ అని, ప్రతి పేదవాడికి అనునిత్యం పథకాలు అందించి ఆదుకుంటున్న ప్రభుత్వం వైయస్సార్ ప్రభుత్వం. మీ కుటుంబం లో మేలు జరిగితేనే నాకు ఓటు వేయండి అని అభ్యర్థించిన ఏకైక నాయకుడు మన జగనన్న అని ఈసారి కూడా మన ఎమ్మెల్యే అభ్యర్థి అదీప్ రాజ్ ను గెలిపించి జగనన్నకు గిఫ్ట్ గా ఇవ్వాలని కోరారు. సమస్యలు ఉంటే అదీప్ రాజ్ దృష్టికి తీసుకువెళ్లి త్వరిత గతిలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజల వద్దకు వెళుతుంటే జగన్మోహన్ రెడ్డి దయవల్ల మాకు చాలా పథకాలు వచ్చాయంటూ లబ్ధి దారులు ఎదురు వచ్చి చెప్పడం ఎంతో ఆనందం ఇస్తోందని అన్నారు., ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కోన రామారావు, మండల జెసిఎస్ కన్వీనర్ వెన్నెల సన్యాసిరావు, వార్డు మెంబెర్ లు పైల హరీష్, పైల వెంకటరావు, వర్రీ రమేష్, చుక్క వెంకట లక్ష్మి, పైల పైడం నాయుడు, పైల ఈశ్వరరావు, పైల అప్పారావు, చీపురుపల్లి శ్రీనివాసరావు, పైల ప్రసాద్, చుక్క శివ, బొంకులదిబ్బ యూత్ సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ క్షేత్రం లో ధాన్యలక్ష్మి అమ్మవారికి పంచామృత అభిషేకాలు



**విజయనగరం, (విశాఖ సమాచారమ్):** ప్రముఖ భారతీయ తత్వ దర్శన కేంద్రం శ్రీ క్షేత్రంలో కొలువై ఉన్న అష్టలక్ష్మి సమేత ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ధాన్యలక్ష్మి అమ్మవారికి పంచామృతాభిషేకాలు గావించారు .శుక్రవారం ఉదయం దేవాలయం అర్చకులు చామర్తి రమేష్ ఆచార్యులు, చామర్తి శ్రీనివాస రమేష్ ఆచార్యులు సంయుక్తంగా వేదమంత్రాల నడుమ ధాన్యలక్ష్మి అమ్మవారికి పంచామృతభిషేకాలు, అర్చన, ప్రత్యేక పూజలు చేశారు .ఈ ఉత్సవంలో దేవాలయం ధర్మకర్తలు దుర్గా బాలాజీ, ఉమాదేవి దంపతులు భక్తులు పాల్గొన్నారు.

## అనకాపల్లి అభివృద్ధికి కూటమి అభ్యర్థులను గెలిపించండి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ అనకాపల్లి జోన్ పరిధిలోని 84 వ వార్డు కొప్పాక, కేఎన్ఆర్ పేట లలో టిడిపి బీజేపీ జనసేన ఉమ్మడి అసెంబ్లీ పార్లమెంట్ అభ్యర్థులు కొణతాల రామకృష్ణ సీఎం రమేష్ ల అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ వార్డ్ ఇన్చార్జ్ మాదంశెట్టి నీ ల బాబు, పార్టీ సీనియర్ నేత బొలిశెట్టి శ్రీనివాసరావు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైకో పాలన పోవాలంటే కూటమి విజయం సాధించాలని అన్నారు. రాష్ట్రాన్ని సమర్థవంతంగా పాలించే సత్తా ఉన్న నాయకుడు చంద్రబాబును గెలిపించుకునేందుకు కూటమికి ఓట్లు వేయాలని వారు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బోయిన మురళి వానపల్లి బాబురావు సూరారపు గిరి మిత్తి పార్టీ రమేష్ ,చిన్న తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ, తెలంగాణ, కర్ణాటక ఓటర్లకు శుభవార్త




తెలుగు రాష్ట్రాల్లో ఈ నెల 13న పోలింగ్ నేపథ్యంలో ద.మ రైల్వే ప్రయాణికులకు శుభవార్త చెప్పింది. తెలంగాణ, కర్ణాటక నుంచి ఏపీకి వచ్చే 22 రైళ్లలో వచ్చే 3 రోజులు అదనపు కోచ్లు ఏర్పాటుచేస్తున్నట్లు వెల్లడించింది. అలాగే ఓటర్ల కోసం 3 రోజులు హైదరాబాద్ నుంచి 199, బెంగళూరు నుంచి 95 స్పెషల్ బస్సులను నడపనున్నట్లు ఏపీఎస్ఆర్టీసీ తెలిపింది.

## అప్పన్న చందనోత్సవములో రత్నాకర్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** దిబ్బవీధిలో కొలువైన శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానంలో చందన మహోత్సవం సందర్భంగా స్వామి వారి నిజరూపాన్ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్ శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా విచ్చేసిన రత్నాకర్ ని ఆలయ నిర్వాహకులు మళ్ల రామచంద్రరావు సాదరంగా ఆహ్వానించి శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రత్నాకర్ మాట్లాడుతూ సింహాచలంలో ఈరోజు చందనోత్సవం సందర్భంగా స్వామి వారి నిజరూపాన్ని దర్శించుకోలేని భక్తులంతా ఇక్కడ స్వామి వారి నిజరూపాన్ని దర్శించుకుని స్వామి వారి ఆశీస్సులు పొందాలని కోరారు.

**ఆలయానికి భక్తుల తాకిడి**

స్థానిక దిబ్బ వీధిలో కొలువై ఉన్న శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి చందనోత్సవం సందర్భంగా ఆలయానికి ఉదయం నుండి భక్తులు తరలివచ్చి స్వామివారి నిజరూప దర్శనాన్ని కనులారా దర్శించి పులకించిపోయారు. ఏడాదికి ఒకసారి కలిగే ఈ మహాభాగ్యాన్ని పొందడం అరుదైన ఆనందకరమైన విషయమని భక్తులు వెల్లడించారు. స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## నవమ పీఠాధిపతి డా. ఉమర్ ఆలీషా 'దివ్యభావలహరి' ఆధ్యాత్మిక విజ్ఞాన ఝరి

**-షేక్ రియాజుద్దీన్ అహమద్,**
**రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత,**
**అనంతపురము, చరవాణి: 9441983007**

ఉత్తమ ఉపాధ్యాయుడు, పరిపాలదక్షుడు, సామాజిక కార్యకర్త, ఎన్నో సంస్థలు, ఎందరో ప్రముఖుల ప్రశంసలు, అభినందనలు అందుకున్న బహుగ్రంథకర్త, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ విశిష్ట పురస్కార గ్రహీత డా. పతికి రమేష్ నారాయణ గారు 1947 ఆగస్టు 27వ తేదీ అనంతపురములో జన్మించారు. వీరి తల్లిదండ్రులు శ్రీమతి రాజ్యలక్ష్మి, శ్రీ పి.ఎల్. నారాయణరావు గారు.

డా.పతికి రమేష్ నారాయణ వృత్తిరీత్యా ఉపాధ్యాయుడైనా ప్రవృత్తి రీత్యా సాహితీప్రియుడు. ప్రాక్పశ్చిమ పురాణ వాఙ్మయం, భాషా సాహిత్యాలు, శాస్త్ర విజ్ఞానం, ఆధ్యాత్మిక వాదం సంబంధించిన ఆంధ్ర, ఆంగ్ల గ్రంథాలపై ఆసక్తి గల అపారమైనచదువరి. వీరు ఆంగ్ల రచనలు, ఆంగ్లానువాదాలు (దీర్ఘకావ్యాలు / కవితా సంకలనాలు), సాహిత్య రచనలు, తాత్విక గ్రంథాలు - జానపద వాఙ్మయం, ఆంగ్లానువాదాలు (నానీల రచనలు), పాపులర్ సైన్స్ వ్యాసాలు, ఆకాశవాణి ప్రసంగాలు, 'అనంత' జానపద గేయాలు, ఆంగ్లానువాదాలు 80కి పైగా రచనలు చేసి పాఠకలోకానికి అందించారు. పలు సంస్థల్లో కీలక పదవుల్లో ఉంటూ సామాజిక సేవ గావించారు. పలు పురస్కారాలు పొందారు.

అలీఘర్ ముస్లిం విశ్వవిద్యాలయంలో ఆచార్య షేక్ మస్తాన్ గారి పర్యవేక్షణలో షేక్ రియాజుద్దీన్ అహమద్ 'ఉమర్ ఆలీషా నాటకాలు- విశ్లేషణ' అనే అంశంపై పరిశోధన చేసి 1992వ సంవత్సరంలో ఎం.ఫిల్. పట్టా పొందారు. పర్యవేక్షకులు 'హిత వాక్కు' అంటూ పరిశోధక విద్యార్థికి శుభాశీస్సులందించారు. అందులో విశ్రాంత ప్రధానాచార్యులు డా. పతికి రమేష్ నారాయణ గారు 'అభినందన' శీర్షికతో కృతికర్తను, కృతి భర్తను అభినందించారు. శ్రీ ఉమర్ ఆలీషా గ్రంథ మండలి వారిచే 2017వ సంవత్సరంలో ప్రచురితమైంది. ప్రతి ఏటా షష్టము పీఠాధిపతి డా. ఉమర్ ఆలీషా గారి వర్ధంతి సందర్భంగా రాష్ట్ర స్థాయిలో వ్యాసరచనా పోటీలు డా. ఉమర్ ఆలీషా సాహితీ సమితి, భీమవరం శాఖ వారు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా 2018వ సంవత్సరంలో "ఉమర్ ఖయ్యాం ఆధ్యాత్మిక తత్పరత" అనే అంశంపై వ్యాసం వ్రాసి డా. పతికి రమేష్ నారాయణ గారు ప్రథమ బహుమతిని పొందారు. ఆ సభలో ముఖ్య అతిథిగా తమ సందేశాన్ని అందించారు. సద్గురువులు నవమ పీఠాధిపతి చేతుల మీదుగా పురస్కారాన్నందుకున్నారు. డా. ఉమర్ ఆలీషా సాహితీ సమితి. భీమవరం రజతోత్సవ సంచిక 'డా. ఉమర్ ఆలీషా కావ్య కిరణావళి'లో మహాకవి డా. ఉమర్ ఆలీషా "నిశాసందేశం" పై వ్రాసిన వ్యాసం పలువురి ప్రశంసలందుకుందంటే అతిశయోక్తి కాదు. అలాగే వీరి బాటలోనే అనంత సాహితీవేత్తలు వ్యాసాలు వ్రాసి బహుమతులందుకొన్నారు.

**'దివ్యభావలహరి' ఆద్యంతం ఆధ్యాత్మికం :-**

శ్రీ విశ్వవిజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం నవమ పీఠాధిపతి సూఫీదార్శనిక వేదాంత చక్రవర్తి, ఆర్షధర్మ ప్రవక్త బ్రహ్మర్షి డా. ఉమర్ ఆలీషా దివ్య భావలహరిలో ఆధ్యాత్మిక దివ్య భావజాలాన్ని సమాజ సేవలను, సాహిత్య పోషణను పరిచయం గావించాలన్న ఉద్దేశ్యంతో సద్గురువుల అనుగ్రహ విశేషంతో రూపొందించారని ఆత్మీయ స్పర్శలో రచయిత డా. పతికి రమేష్ నారాయణ గారు తెలియజేశారు.

కుల, మత, వర్గ, ప్రాంతాలకతీతంగా విశ్వవ్యాప్తంగా గురువులు ఆవిర్భవించి లోకాన్ని సత్యమార్గం వైపు నడిపించారు, నేటికీ నడిపిస్తున్నారు. వందల ఏళ్ళనాడే పిఠాపురం పుణ్యక్షేత్రంలో 'శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం' నెలకొలిపి అందరిని సన్మార్గంలో నడిపిస్తున్న సద్గురువరేణ్యులైన పీఠాధిపతులు అపరయోగుల వలె శిష్య పరమాణువులను సరైన రీతిలో జీవించేలా, ఉత్తమ గతులు ప్రాప్తించేలా జ్ఞానబోధనందిస్తున్నారు. ప్రస్తుతం నవమ పీఠాధిపతులు బ్రహ్మశ్రీ డా౹౹ ఉమర్ ఆలీషా సద్గురువులు మరో అడుగు ముందుకేసి ఆధ్యాత్మిక విద్యకు సమాజ సేవలను సైతం జోడించి పీఠాన్ని మరింత జ్ఞానవంతం, తేజోవంతం చేశారు. అపరధన్వంతరిగా, లోకాన్ని నడిపించే సద్బోధకుడిగా బహుముఖ ప్రజ్ఞాశాలిగా రాణిస్తున్నారు. 'విజ్ఞాన జ్యోతి' (రెండు భాగాలు), 'తత్వమార్గం' (నాలుగు భాగాలు), ఇతర ఆధ్యాత్మిక సాహిత్యాన్ని లోకానికందించారని సీనియర్ జర్నలిస్ట్ గుంటి మురళీకృష్ణ భరద్వాజ్ గారు ముందుమాటలో తమ అభిప్రాయాన్ని, అభినందనలు తెలిపారు.

షష్టమ పీఠాధిపతి మహాకవి డా. ఉమర్ ఆలీషా గారి ఖండకావ్యంలోని 'ఈశ్వరుడు' శీర్షికన వెలువడిన నాలుగు పద్యాలను జోడించారు. శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం పిఠాపురం పరిచయం, పీఠం విశిష్టత, పూర్వ పీఠాధిపతులు, పీఠం కేంద్ర స్థానం, పంచ దివ్య కేంద్రాలు, నవమ పీఠాధిపతి డా. ఉమర్ ఆలీషా గారి జీవిత చరిత్ర, త్రయీసాధన, పీఠం కార్యక్రమాలు, ఉమర్ ఆలీషా రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ సేవలు, డా. ఉమర్ ఆలీషా సాహితీ సమితి, భీమవరం శాఖ సేవలు, ఆధునీకరణ చర్యలు, ఆధ్యాత్మిక ప్రచురణలు, పీఠం పర్వదినాలు, అభినందన రాష్ట్ర, జాతీయ పురస్కారాలు, సద్గురువుల ఆధ్యాత్మిక దివ్యవాణి - ఆధ్యాత్మిక ప్రచురణలు, విజ్ఞాన జ్యోతి-1, విజ్ఞాన జ్యోతి-2, తత్వమార్గం-1, తత్వమార్గం-2, సద్గురువులు- ప్రాశస్త్యం, రచయిత పరిచయం ఇందులో వివరించబడ్డాయి.

శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం నవము పీఠాధిపతుల పట్ల అచంచల గౌరవ భావం, భక్తిశ్రద్ధలు కారణంగా 'దివ్య భావలహరి' పుస్తకాన్ని రచయిత రచించారు. నవమ పీఠాధిపతి డా. ఉమర్ ఆలీషా గారి 58వ జన్మదినం సందర్భంగా డా. ఉమర్ ఆలీషా సాహితీ సమితి. అనంతపురము శాఖ ఆధ్వర్యంలో కురుగుంట పంచాయితీ వేదికగా చేసుకొని కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి ఉచిత సేవలందించడంతో పాటు 'పుస్తకావిష్కరణ' గావించారు. పలు సామాజిక సంస్థలు, సభ్యులు సహకరించి విజయవంతం చేశారు.

# 36 వార్డ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వంశీకృష్ణ శ్రీనివాస్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** శుక్రవారం దక్షిణ నియోజకవర్గం కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్ 36 వార్డ్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో ప్రతి ఇంటికి వెళ్లి గాజు గ్లాస్ గుర్తుపై ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తనకు, సైకిల్ గుర్తుపై ఎంపీ అభ్యర్థి అయిన శ్రీ భరత్‌కి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రతి వార్డ్ లో ప్రణాళిక రూపకల్పన చేసి, అభివృద్ధి అంటే ఏంటో ప్రజలకు చూపించి , దక్షిణం లో చిరస్థాయిగా నిలిచిపోయే రీతిలో పని చేస్తానని అన్నారు. కార్యక్రమంలో టిడిపి ,బిజెపి, జనసేన శ్రేణులు పాల్గొన్నారు.


**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

ఇ-టెండరు నం-CPMGSUWATEN GG2024003, తేది: 04.05.2024

**పని పేరు: -** ఈస్ట్ కోస్ట్ రైల్వే యొక్క వాల్తేరు డివిజన్‌లో ఎన్ఎమ్‌డిసి ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్‌కు గూడ్స్ ట్రాఫిక్ యొక్క రెగ్యులేషన్ కొరకు అంబగావ్- అమగుర మధ్యన కి.మి 277.030 వద్ద నూతన బ్లాక్ స్టేషన్ యొక్క ప్రతిపాదన యొక్క అభివృద్ధికి సంబంధించిన కెకె లైన్ డౌన్ యొక్క మళ్లింపు కొరకు మెషిన్ క్రష్డ్ హార్డ్ స్టోన్ యొక్క సరఫరా, స్టాకింగ్, మరియు పరచడంతో పాటు పి.వే అనుసంధాన పనులు అమలు.

**పనుల కొరకు సుమారు ధర :**

1,31,48,405.12, బయానా (రూ.) : 2,15,800.00/-. పని పూర్తి చేయు కాలం : 04 (నాలుగు) నెలలు

**టెండర్ ముగింపు తేది మరియు సమయం :**

తేది 27.05.2024న 15.00 గం.లకు

సంస్థ లెటర్ హెడ్‌పై దాఖలు చేయబడినప్పటికీ, సకాలంలో అందినప్పటికీ కూడా సదరు టెండర్లపై తపాలా/కొరియర్/ఫ్యాక్స్ లేదా స్వయంగా ఎటువంటి మాన్యువల్ ఆఫర్లు స్వీకరించబడవు. అట్టి మాన్యువల్ ఆఫర్లు చెల్లనివిగా పరిగణించబడును మరియు ఎటువంటి పరిశీలన లేకుండా తిరస్కరించబడును.

పై ఇ-టెండరు యొక్క ఇ-టెండరు డాక్యుమెంట్లు కలుపుకుని పూర్తి సమాచారం వెబ్‌సైట్ https:// www.ireps.gov.in లో లభిస్తుంది.

గమనిక: కాబోరు టెండరుదారులు ఈ టెండరు కొరకు జారీ చేయబడినట్టి ఏవేని సవరణలు/మార్పులు గమనించుటకు టెండరు ముగింపు తేదీనకు ముందు 15 (పదిహేను) రోజులు వెబ్‌సైట్‌ను తిరిగి దర్శించవలసి ఉంటుందని తెలియజేయడమైనది. టెండరుదారులు / బిడ్డర్లు IREPS పోర్టల్‌పై ఖచ్చితంగా నమోదు చేయబడాలి మరియు డిజిటల్ సిగ్నేచర్ క్లాస్-III సర్టిఫికెట్ కలిగి ఉండాలి. కేవలం రిజిస్టర్ టెండరుదారులు / బిడ్డర్లు మాత్రమే ఇ-టెండరింగ్‌లో పాల్గొనవచ్చును.

టెండరుదారులు అన్ని సూచనలను జాగ్రత్తగా చదవగలరు. మరియు అన్ని సూచలనకు అనుగుణంగా ఉండేలా టెండరుదారు చూసుకొనగలరు.

డిప్యూటీ చీఫ్ ఇంజనీర్/జిఎస్‌యూ/ వాల్తేరు

PR-103/P/24-25


# అక్షయతృతీయ సందర్భంగా బాల్యవివాహాల నిరోధంపై ప్రచారం




**విజయనగరం:** శుభప్రదమైన అక్షయ తృతీయ పండుగ సందర్భంగా బాల్యవివాహాలు ఎక్కువగా జరిగే అవకాశం వున్న కారణంగా యీ అంశంపై జిల్లాలోని 15 మండలాల్లో బాల్య వివాహాల నిరోధంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు శుక్రవారం చేపట్టడం జరిగిందని బెజ్జిపురం యూత్ క్లబ్ ఏక్సిస్ ఫర్ జస్టిస్ జిల్లా సమన్వయ కర్త జి.ఝాన్సీరాణి తెలిపారు. కైలాష్ సత్యర్థి ఫౌండేషన్ సహకారంతో యూత్‌క్లబ్ బెజ్జిపురం నిర్వహిస్తున్న బాలలకు అందుబాటులో న్యాయం కార్యక్రమంలో భాగంగా జిల్లాలో బాల్య వివాహాలు అధికంగా నమోదవుతున్న 15 మండలాల్లో యీ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఏప్రిల్ 1వ తేదీ నుంచి మే 10వ తేదీ వరకు జిల్లాలోని యీ మండలాల్లో బాల్యవివాహాలను వ్యతిరేకిస్తూ, వీటివల్ల కలిగే సామాజిక, ఆరోగ్య పరమైన అనర్థాలను వివరిస్తూ యూత్‌క్లబ్ డైరక్టర్ ఎం.ప్రసాదరావు ఆధ్వర్యంలో కార్యక్రమాలు చేపడుతున్నట్టు తెలిపారు. బాల్యవివాహాలు జరుగుతున్నట్టు గుర్తించిన ప్రాంతాల్లో వెంటనే బాల్య వివాహ నిషేధ చట్టాన్ని అమలుచేసే అధికారుల దృష్టికి తీసుకువెళు న్నామని, స్త్రీశిశు సంక్షేమశాఖ, గ్రామీణాభివృద్ధి శాఖల సహకారంతో చిన్న వయసులోనే జరిగే వివాహాలు నిలుపుదల చేసే ప్రయత్నం చేస్తున్నట్టు పేర్కొన్నారు. బాల్యవివాహాల నిషేధచట్టం-2006 పై అవగాహన కల్పించడం జరుగుతోందన్నారు. విజయనగరంలోని జమ్ము నారాయణ పురంలో శుక్రవారం స్థానిక ప్రజలతో సమావేశం నిర్వహించి అవగాహన కల్పించామన్నారు.

బాల్య వివాహాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వారు 100, 112, 1098, 18001027222 తదితర హెల్ప్‌లైన్ నెంబర్లకు ఫోన్ చేసి బాల్య వివాహాల నుండి బాలలకు రక్షణ కల్పించవచ్చని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమాల్లో కమ్యూనిటీ సోషల్ వర్కర్ బి.ఫల్గుణ, పి.ఓ. రామకోటి, అంగన్‌వాడీ కార్యకర్తలు పి.ఇందిర, ఫీల్డ్ అసిస్టెంట్ ప్రసాద్, ఏ.ఎన్.ఎం. టి.విజయ, ఆశ కార్యకర్త పి.నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# విశాఖనే పాలనా రాజధాని చేద్దాం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖే రాజధాని అవుతుందని, అందుకు తామంతా బేషరతుగా మద్దతు తెలుపుతున్నామని వైజాగ్ నార్త్ మేథావులు స్పష్టం చేశారు. శుక్రవారం సీతమ్మధార కేఎస్ఆర్ ప్లాజాలో జరిగిన ఇంటలెక్ట్యువల్ మీట్ కు విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ, విశాఖ నార్త్ ఎమ్మెల్యే అభ్యర్థి కెకె హాజరయ్యారు. ఈ సందర్భంగా సభ్యులంతా రాజధాని నగరంగా వైజాగ్ కే మద్దతు పలికారు. వచ్చే ఎన్నికల్లో జగనన్ననే మళ్లీ ముఖ్యమంత్రిని చేద్దామని, జగన్ చొరవతోనే విశాఖ ఇంతలా అభివృద్ధి చెందిందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ ఎన్నికల్లో తమను భారీ మెజారిటీతో గెలిపించాలని ఝాన్సీ, కేకే రాజు వారందరికీ విజ్ఞప్తి చేశారు. బొడ్డేటి హేమాంబరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి వీఎంఆర్డీఏ చైర్ పర్సన్ సనపల చంద్రమౌళి హాజరయ్యారు. ఇతర వక్తలు మళ్ల వెంకటరావు, ఆడారి కిషోర్ కుమార్, సంజీవయ్య, మురళీధర్, జీఎస్ రావు, ఆడారి దివ్య కళా తదితరులు పాల్గొన్నారు.

# పాడేరు వారపు సంతలో ఎన్డీయే కూటమి అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం





**పాడేరు, (విశాఖ సమాచారమ్):** బీజేపీ టీడీపి జనసేన ఉమ్మడి అభ్యర్థులు కొత్తపల్లి గీత, పాడేరు అసెంబ్లీ అభ్యర్థి గిడ్డి ఈశ్వరి కి మద్దతుగా శుక్రవారం పాడేరు వారపు సంత లో పాడేరు బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సల్లా రామకృష్ణ మండల అధ్యక్షుడు పాంగి రవిచంద్ర, ఆధ్వర్యంలో ఇంటిఇంటి కి షాపులు కి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు,నరేంద్ర మోడీ కి మరోసారి అవకాశం ఇవ్వాలని బీజేపీ మైనారిటీ మోర్చా అరకు పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జి రవికుమార్ పెనుమాక అన్నారు, ,సైకో పోవాలి ఎన్డీఏ కూటమి రావాలి ,జాబు కావాలంటే కూటమి రావాలి సైకిల్ గుర్తుకు ,కమలం గుర్తుకు ఓటు వేయాలని ఇంటిఇంటి ప్రచారం చేశారు ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో అవినీతి పాలన సాగుతోందని పంచాయతీ నిధులు సైతం జగన్మోహన్ రెడ్డి దోచుకున్నారని ఆయన అన్నారు, వైసీపీ అరాచక పాలన పై ప్రజలు మే 13 ఎన్నికల్లో వైసీపీ వ్యతిరేకంగా ఓటు సైకిల్ గుర్తుకు కమలం గుర్తు కు ఓటు వేయాలని కోరారు, రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ఒక్క చాన్స్ అని అధికారంలోకి వచ్చి 13 లక్షల రూపాయల అప్పులు చేసి రాష్ట్ర ఖజానాకు చిల్లు పెట్టారు అని,నేడు ఉద్యోగుల కు జీతాలు కూడా ఇవ్వలేని రాష్టంగా ఉందని తెలిపారు, రాష్ట్రంలో నిరుద్యోగం పెరిగింది ఉపాధి అవకాశాలు లేవు,గ్రామ పంచాయితీ నిధులు సైతం దోచుకున్నారు,రాష్ట్రంలో నిత్యావసర సరు కుల ధరలు పెరిగాయని బస్సు ఛార్జీలు ధరలు 3 సార్లు పెంచారు,విద్యుత్ చార్జీల పెంపు ను 7 సార్లు పెంచుతూ సామాన్యు లను రోడ్డున పడేస్తుందని జగన్మోహన్ రెడ్డి పాలన లో అని విమర్శించారు, అందుకే మే13 ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు,అసెంబ్లీ కి, పార్లమెంటు అభ్యర్థి కొత్తపల్లి గీత బీజేపీ గుర్తుకు కమలం గుర్తుకు ఓటు వేయాలని రవికుమార్ పెనుమాక అన్నారు, అదేవిధంగా ప్రతీ విద్యార్థిని విద్యార్థులు 15,000 రూ ఎంతమంది ఉన్నా ఇవ్వనుందని, రైతులు కు 20,000 వేల రూపాయలు ఇవ్వనుందని తెలిపారు, రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే ఈ ఎన్నికల్లో చంద్రబాబు, నరేంద్ర మోడీ, పవన్ కళ్యాణ్ కూటమి మద్దతు ఇవ్వాలని కోరారు, ,అదేవిధంగా పార్లమెంట్ అభ్యర్థి కొత్తపల్లి గీత బీజేపీ కి కమలం గుర్తుకు ఓటు వేయాలని కోరారు, బీజేపీ మండల అధ్యక్షుడు పాంగి రవిచంద్ర, బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు లకే స్వాతి,నందోలి ఉమా మహేష్,,లకే అబ్బాయి దొర రిటైర్డ్ జేడీ,జనసేన నాయకులు అశోక్ కుమార్ పెనుమాక, చంద్రిక తదితరులు అధిక సంఖ్యలో టీడీపి, బీజేపీ గంగాధర్ ,లక్ష్మయ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెదపల్లి గ్రామం నుంచి వైసిపిలోకి చేరికలు



**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** మున్సిపాలిటీ పరిధిలో పెదపల్లి గ్రామానికి చెందిన పలువురు వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి యువి రమణమూర్తి రాజు ఎన్నికల ప్రచారం అనంతరం వీరందరికీ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.పార్టీలోకి చేరిన వారిలో బొద్దపు నారాయణరావు, బొద్దపు అప్పారావు,మరస ఈశ్వరరావు, గొర్లె శ్రీను బొద్దపు కాశి,బొద్దపు రమణ, మరిసా రమణ, గంధం రమణ, మరిసా నరసింహారావు, కనిగట్ల గోవిందు,బొద్దపు కాసుల నాయుడు, చిత్త ఈశ్వరరావు,సిగిరెడ్డి దుర్గ, నల్లమార భాస్కరరావు, బొద్దపు శ్రీను, మరిసా రాజు, తుంపాల నానాజీ, సిగిరెడ్డి రమణ, చిత్త శ్రీను, బొద్దపు సూరిబాబు,బొద్దపు విశ్వనాథంలు ఉన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బొద్దపు యర్రయ్య దొర, కౌన్సిలర్లు దాసరి చిన్నమ్మలు కుమార్,దుంగా అచ్యుతరావు, కోడి గుడ్డు రమణబాబు, వైసిపి యువ నాయకులు దాసరి గణేష్ బొద్దపు తులసీరావు,బొద్దపు యర్రయ్య నాయుడు, బొద్దపు మనీ ప్రకాష్ తది తరులు పాల్గొన్నారు.

# ప్రశాంత ఎన్నికలకు పటిష్టమైన భద్రత



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా నిష్పక్షపాతంగా జరిగేందుకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి తెలిపారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో ఎన్నికల పరిశీలకులు, ఎస్పీ కేవీ మురళీకృష్ణ లతో కలిసి పోలీసు అధికారులు, కేంద్ర బలగాల అధికారులతో శాంతిభద్రతల నిర్వహణ విషయమై చేపడుతున్న చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గానికి డీఎస్పీ స్థాయి పోలీసు అధికారుల్ని నియమించడం జరిగిందని చెప్పారు. జిల్లాలో ఎక్కడా తీవ్రస్థాయి గొడవలు తలెత్తే అవకాశం లేదని అయినా పోలీసు అధికారులు భద్రతా దళాలు అత్యంత జాగరూకతతో విధి నిర్వహణ చేయాలన్నారు. చిన్న పొరపాటుకు కూడా అవకాశం ఇవ్వకుండా ఏమాత్రం ఏమరపాటు లేకుండా ఉండాలన్నారు. పోలింగ్ సిబ్బందిని పోలింగ్ కేంద్రాలకు తీసుకు వెళ్లేటప్పుడు వాహనాన్ని మధ్యలో ఎట్టి పరిస్థితుల్లోనూ ఆపరాదన్నారు.. పోలింగ్ సమయంలో మొదటి మూడు గంటలు, ఆఖరు రెండు గంటలు కీలకమైనవనీ ఆ సమయంలో సమర్థవంతంగా పనిచేయాలన్నారు. 11వ తేదీ సాయంత్రం 6 గంటల నుండి ఎటువంటి సభలు సమావేశాలు ర్యాలీలు జరగకుండా చూడాలన్నారు. అదేవిధంగా పోస్టర్లు కటౌట్లు ఏర్పాటు చేయరాదన్నారు. ముఖ్యంగా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఇంటిలిజెంట్ రిపోర్టు ద్వారా ప్రణాళికాయుతంగా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా ఎస్పీ కేవీ మురళీకృష్ణ మాట్లాడుతూ "నో వైలెన్స్- నో రీపోల్" అనే భావంతో ప్రతి ఒక్కరూ పనిచేయాలని పిలుపునిచ్చారు. అన్ని పోలింగ్ కేంద్రాల పరిస్థితిని పరిశీలించి అంచనాలు రూపొందించామని సమస్యాత్మక కేంద్రాలకు తగిన బందోబస్తు ఏర్పాట్లు చేసామన్నారు. ఎన్.సి.సి., ఎన్.ఎస్. ఎస్., ఎక్స్ సర్వీస్ మెన్ ల సేవలు వినియోగించుకునే సమయంలో వారిని వేరొక నియోజకవర్గంలో విధులకు వినియోగించు కోవాలని అన్ని విధాలా పరిశీలించి వివాహ రహితులకే ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.

పరిశీలకులు మాట్లాడుతూ ఎటువంటి సమస్యలు తలెత్తకుండా నిష్పక్షపాత పారదర్శక మైన ఎన్నికలు జరిగేలా అందరూ కృషి చేయాలన్నారు. ఆఖరు రెండు రోజులలో వివిధ స్థాయిలలో ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించే అవకాశాలు ఉన్నందున సూక్ష్మస్థాయిలో తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో సాధారణ పరిశీలకులు దల్జీత్ సింగ్ మంగత్, రాకేష్ కుమార్, మోహన్ దహికర్, రామస్వామి, ఏ ఎస్ పి బి.విజయభాస్కర్ ఆరు నియోజకవర్గాల డిఎస్పీలు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు డి రామ్మూర్తి ఇతర పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జగన్మోహన్ రెడ్డి తోనే సామాజిక న్యాయం




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** చంద్రబాబు నాయుడు కాపులను మోసం చేసిన విధంగా ఏ సామాజిక వర్గాన్ని మోసం చేయలేదని, కాపు సామాజిక వర్గానికి జగన్మోహన్ రెడ్డి వల్లే సామాజిక న్యాయం జరిగిందని విశాఖ పశ్చిమ నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ అన్నారు. పారిశ్రామిక ప్రాంతం పిలక వానిపాలెం రోడ్లో గల గల్లా ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన కాపు, తెల్లగ, బలిజ,తూర్పు కాపు, సంఘాల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విశాఖ పశ్చిమ నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ పాల్గొన్నారు. ఆనంద్ కుమార్ కి ఈ ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న సామాజిక వర్గాల పెద్దలు, నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆనంద్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత విశాఖ పశ్చిమ టిడిపి ఎమ్మెల్యే గణబాబు నియోజకవర్గంలో అనేక అక్రమాలకు, అవినీతికి పాల్పడ్డారని, ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుండి నియోజకవర్గంలో ఎటువంటి అభివృద్ధి కార్యక్రమం చేయలేదని ఆయన మండిపడ్డారు. తాను ఈ నియోజకవర్గ బాధ్యతలు తీసుకున్న నాటి నుండి సుమారు 225 కోట్ల రూపాయల అభివృద్ధి కార్యక్రమాలు చేసినట్లు వివరించారు. పార్టీలకు. కులాలకు, సామాజిక వర్గాలు, బేధం లేకుండా విశాఖ పశ్చిమ లో ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తున్నట్లు ఆయన వివరించారు. ఒక్కసారి తనను ఈ నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిపించు కున్నట్లయితే అన్ని సామాజివర్గాలకి సమ న్యాయం చేస్తానని, కష్టం వస్తే ఆదుకుంటానని ఈసారి అవకాశం తనకు కల్పించాలన్నారు.

గణబాబుకు రెండుసార్లు అవకాశం ఇచ్చారని, ఈసారి తనకు అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు. గెలిచిన తర్వాత ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలు, అమలతోపాటు. నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో విశాఖ పశ్చిమ నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగాతనకు, ని విశాఖ వైసిపి ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ లక్ష్మి కి రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తు పై వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఈ కార్యక్రమంలో పాల్గొన్న సామాజిక వర్గాల ప్రతినిధులను కోరారు.

# వైసీపీలోకి చేరిన గోవిందపాలెం టీడీపీ నాయకులు



**రాంబిల్లి, (విశాఖ సమాచారమ్):** తెలుగు దేశం పార్టీ నాయకులు ఆ పార్టీని వీడి, వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ గూటికి చేరారు. మండలంలో గోవిందపాలెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు శుక్రవారం ఆ పార్టీని వీడి నియోజకవర్గ శాసన సభ్యులు యు.వి. రమణమూర్తి రాజు (కన్నబాబు) సమక్షంలో వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. వారికి ఎమ్మెల్యే స్వయంగా కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరడం జరిగిందన్నారు. గ్రామంలో వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం అయ్యే విధంగా పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని పార్టీలో చేరిన వారు తెలిపారు.

ఈగల వెంకటరావు, పొన్నాడ ప్రకాష్, శీరం సత్యంలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి దూళి నాగరాజు, మాజీ మండల కన్వీనర్ జి.శిరీషా శ్రీను బాబు, మండల పార్టీ అధ్యక్షులు పిన్నమ రాజు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు మహాశయులారా !

ఓటు వేసేముందు ఒక్కసారి ఆలోచించండి

ముఖ్యంగా మొదటిసారి ఓటువేసే వారు, విద్యార్థులు, యువతీ యువకులు బాగా ఆలోచించండి.

రాష్ట్రాన్ని పరిపాలించడం అంటే ఏమిటి ?
అభివృద్ధి అంటే ఏమిటి ?
సహాయం అంటే ఏమిటి ?
ఆదాయం అంటే ఏమిటి ?
అప్పులు అంటే ఏమిటి ?
సౌకర్యాలు అంటే ఏమిటి ?
ఉపాధి అంటే ఏమిటి ?
రాష్ట్రానికి ఆదాయం ఎలా వస్తుందో మీకు తెలుసా ?
పన్నులు, కేంద్ర ప్రభుత్వ గ్రాంటులు మాత్రమే ఆదాయం అనుకుంటున్నారా ?



మీరు ఉద్యోగం చేయాలనుకుంటున్నారా ?
వ్యాపారం చేయాలనుకుంటున్నారా ?
పరిశ్రమలు స్థాపించాలనుకుంటున్నారా ?
మీ మాట ఎవరు వింటారని భావిస్తున్నారు ?
మిమ్మల్ని ఎవరు ప్రోత్సాహిస్తారని భావిస్తున్నారు ?
మీకు తెలియకపోతే ప్రత్యేక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పరిపాలించిన రెండుపార్టీల పనితీరును గురించి పెద్దలను అడగండి.
ఏ ప్రభుత్వం ఏ దిశగా అడుగులు వేసిందో విశ్లేషించండి.
రాష్ట్ర ప్రగతి ఏ విధంగా ఉండబోతోందని మీరు భావిస్తున్నారు ?

# నాదైతే ఒకటే సమాధానం.

*రెండు పార్టీల పరిపాలనను నేను క్షుణ్ణంగా పరిశీలించాను. చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో పవన్‌కళ్యాణ్ గారి నిబద్ధతగల విధానాలతో ప్రధానమంత్రి నరేంద్రమోదీ గారి సంపూర్ణ మద్దతుతో ఏర్పడిన ఎన్డీప కూటమి మాత్రమే విద్యార్థులకు, యువతరానికి మంచి భవిష్యత్తును అందించగలదు.*

**మీరు పై ప్రశ్నలను గురించి మీలో మీరు చర్చించుకుంటే చివరకు ఇదే సమాధానం వస్తుంది. మీ చర్చలు రాష్ట్రాన్ని ఖచ్చితంగా అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లేలా దిశానిర్దేశం చేస్తాయి.**

**అభ్యర్థుల గుణగణాలను కూడా పరిశీలించడం మరువకండి.**

**నేరచరితులను రాజకీయాల నుండి బహిష్కరించాలంటే వారికి మీరు ఎన్నడూ ఓటు వేయకూడదు.**

ఇట్లు మీ శ్రేయోభిలాషి

# డి.ఎన్.రెడ్డి

అధ్యక్షులు

## అఖిల భారత సైరా రెడ్డి సంక్షేమ సంఘం

అధ్యక్షులు : విశాఖపట్నం పోర్టు & డాక్ ఎంప్లాయీస్ శ్రామిక యూనియన్

సెల్ : 8096564444

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Parawada : Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Araku : Cell: 94401 84106,
VSP : 94937 77390, 7382585777. Arilova : 90149 11305 Maddilapalem : 99084 24231, Yelamanchili : 9441356676